
MAHANAGAR DINAPATRIKA

మహానగర్

విజయవాడ | సంపుటి : 10 | సంచిక : 304 | పేజీలు : 8 | శనివారం 24 అక్టోబర్ 2026 | వెల : 6-00



నవంబరు నుంచి చింతలపూడి పనులు పునఃప్రారంభం

పోలవరం కుడి, ఎడమ కాలువల విస్తరణపై దృష్టి

నిరంతర కార్యక్రమంగా జలధార-జలహారతి

తుపాను వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

సమర్థ నీటి నిర్వహణతో వర్షపు నీటి సద్వినియోగంపై దిశానిర్దేశం

ఎన్నికల పనుల్లో బిజిగా ఉన్నా జల వనరుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి, మహానగర్

ఈ ఏడాది నవంబరు నుంచి చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇప్పటికే పర్యావరణ అనుమతులన్నీ వచ్చినందున త్వరితగతిన పనులు పునఃప్రారంభించాలని జలవనరుల శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి రాజకీయపరమైన అంశాల్లో బిజీగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రెండు గంటలకు పైగా సమయాన్ని జలవనరుల శాఖపై సమీక్షకు వెచ్చించారు. అటు బంగాళాఖాతంలో ఏర్పడనున్న తుపాను కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచనలు జారీ చేశారు. రాష్ట్రంలో జలవనరుల సమర్థ నిర్వహణ, నదుల అనుసంధానమే లక్ష్యంగా జల వనరుల శాఖ పనిచేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.. రాష్ట్రంలో గుర్తించిన 36 ప్రాధాన్య ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, 2028 డిసెంబరు నాటికి అన్ని ప్రాజెక్టులనూ అందుబాటులోకి తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు, ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాలువల వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. కాలువలపై సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. జల హారతి కార్పొరేషన్ ద్వారా జల వనరుల శాఖకు ఆదాయాన్ని సమకూర్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో సాంకేతిక అంశాల - మిగతా 2లో

విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి



- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి
- సమాజంలో తలెత్తుతున్న కొత్త సవాళ్లు, రుగ్మతలను ఎదుర్కోవడంతో పాటు దేశాన్ని విభజించే శక్తులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలి
- గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది
- దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి
- కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి

5

లైసెన్స్‌కు కొత్త రూల్స్



- డ్రైవింగ్ టెస్ట్ పాస్ మార్కులు 75 శాతానికి పెంపు
- భారతీయులు, విదేశీయులకు జారీ చేసే లేదా రెన్యూవల్ డ్రైవింగ్ లైసెన్సుల కోసం వేర్వేరు రంగుల పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్రం భవన
- విదేశీయులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఈ ప్రత్యేక రంగుల విధానాన్ని ప్రతిపాదించింది

ముంచుకొస్తున్న అర్ణబ్ తుపాను



- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- 26 నాటికి తుపానుగా మారే అవకాశం
- దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో అతి భారీ వర్షాలు
- కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు
- నేటి నుంచి 2 రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు

2

భారత్ లక్ష్యంగా చేసుకున్నది కాదు

- అమెరికా వర్క్ వీసా రూల్స్‌పై రూబియో
- అమెరికా జాతీయ ప్రయోజనాలకు, ముఖ్యంగా కార్మికులకు ప్రాధాన్యం ఇస్తోందని రూబియో స్పష్టం



5



దేశం ముందు వాస్తవాలు పెట్టండి

- మోదీకి ఖర్గే మూడు ప్రశ్నలు- చైనా పాలసీపై తీవ్ర విమర్శలు
- భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే.
- చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని ఆరోపించారు.
- అరుణాచల్‌లో చైనా సైన్యంతో ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి

5

ముగిసిన పరిషత్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం



- 25న తుది జాబితా ప్రకటన
- రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది.
- నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు
- నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది

శకునిని తలపిస్తున్న చంద్రబాబు

- తిరగబడండి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి
- రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు
- తొండి, అన్యాయం, దౌర్జన్యంతోనే స్థానిక ఎన్నికల నిర్వహణ
- సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా చంద్రబాబుకు, ఎస్ఈసీకి బుద్ధి రాలేదు
- సాక్ష్యాధారాలతో టీడీపీ గూండాల దాడులు, దౌర్జన్యాలపై ఫిర్యాదు చేశాం
- ఇప్పటికీ ఏ ఒక్కరినీ సస్పెండ్ చేయలేదు.. కనీసం బదిలీ కూడా చేయలేదు
- ఎస్ఈసీ, పోలీసులు, అధికారులు బాబుకు తొత్తులుగా మారిపోయారు
- ఇప్పుడే ఇలా ఉంటే పోలింగ్ ముగిసే నాటికి వీళ్ల అరాచకాలు



అమరావతి, మహానగర్

"ప్రజాస్వామ్యంలో నియంతృత్వ ధోరణి ప్రజ్వరిలలతే ప్రజలకు స్వేచ్ఛ ఉండదు.. ఎలాంటి హక్కులు ఉండవు. ఈరోజు నామినేషన్ పత్రాలు లాక్కొని చించేస్తున్నట్టుగానే రేపొద్దున మీ ఆస్తిపత్రాలతో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే లాక్కొని చించేసి మీ ఆస్తి తమదంటారు. ప్రజలందరికీ ఒకటే పిలుపునిస్తున్నా. ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నా. ప్రతీ ఒక్కరూ తిరగబడండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోండి. లేకుంటే మీ ఆస్తులు, మీ హక్కులకే కాదు.. మీ ప్రాణాలకు కూడా రక్షణ ఉండదు' అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాకాండ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై దాడులు, ఎంపీటీసీ, - మిగతా 2లో

మహానగర్

నవంబరు నుంచి చింతలపూడి పనులు పునఃప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రామాణిక కార్యాచరణ విధానం ప్రకారం పనులు చేపట్టాలని, అత్యుత్తమ నిపుణులను నియమించి ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షించాలని సూచించారు. చారిత్రక ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నందున నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రాజెక్టులో ఇప్పటివరకు 90.2 శాతం సివిల్ పనులు పూర్తి అయినట్టు అధికారులు సీఎంకు వివరించారు. ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్‌లో గ్యాప్-1, గ్యాప్-2 పనులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. నిపుణుల కమిటీ పలుమార్లు ప్రాజెక్టును సందర్శించి నిర్మాణ పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కాలువల ద్వారా గరిష్ఠ స్థాయిలో నీటిని తరలించేలా వాటి సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ప్రాజెక్టు వద్ద నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జిని పూర్తి చేసి రాకపోకలతోపాటు పర్యాటక అభివృద్ధికి అవకాశాలు కల్పించాలని సూచించారు. గోదావరి--పెన్నా అనుసంధానంపై కార్యాచరణ ప్రారంభించాలని, గోదావరి నుంచి కావేరి వరకు నీటిని తరలించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రకాశం బ్యారేజికి ఎగువన, దిగువన వైకుంఠపురం, చోడవరం వద్ద ఆనకట్టల నిర్మాణం ద్వారా 14 టీఎంసీల నీటిని నిల్వ చేసే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. రాష్ట్రంలోని ఎత్తిపోతల పథకాలన్నీ క్రియాశీలంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాలువల వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు, భద్రాచలం నుంచి రాజమహేంద్రవరం, విజయవాడ మీదుగా విశాఖపట్నం వరకు అంతర్గత జల రవాణాకు అవసరమైన నావిగేషన్ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు.



జలధార--జలహారతి నిరంతర కార్యక్రమం

జలధార--జలహారతి రెండో దశ పనులను మార్చి 31 వరకు కొనసాగిస్తూ, 150 రోజుల కార్యక్రమంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉపాధి హామీ పథకం వీబీజీ రామ్ జీతో అనుసంధానం చేసి పనులు చేపట్టాలన్నారు. 2027 ఏప్రిల్ 1 నుంచి మూడో దశ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. భూగర్భ జలమట్టాలను మూడు మీటర్లకు పైగా పెంచే లక్ష్యంతో చర్యలు చేపట్టాలన్నారు. జలధార--జల హారతిని నిరంతర కార్యక్రమంగా కొనసాగిస్తూ వర్షపు నీటిని ఒడిసి పట్టాలని, చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలను పెంచాలని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉన్నా ప్రకృతి వ్యవసాయం ద్వారా స్థూల వ్యవసాయ ఉత్పత్తి తగ్గకుండా చూడాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టే 36 ప్రాజెక్టులతో పాటు ఉత్తరాంధ్రలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కాలువలపై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలని ముఖ్యమంత్రి అన్నారు. డెల్టా ఆధునికీకరణ పనులు చేపట్టి కాలువల నిర్వహణను మెరుగుపరచాలని, పూడిక తొలగించి చిట్ట చివరి ఎకరాకు కూడా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. లాకులు, షట్టర్లు, గేట్ల నిర్వహణను పటిష్ఠం చేయాలని సూచించారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తత

బంగాళాఖాతంలో ఏర్పడే తుపాను ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలను సద్వినియోగం చేసుకుంటూ రిజర్వాయర్లు, చెరువులను నింపాలని సూచించారు. వరద నిర్వహణ, నీటి నిర్వహణ, విపత్తుల నిర్వహణపై సమగ్ర కార్యాచరణ అమలు చేయాలన్నారు. భూగర్భ జలాలు పెరిగేలా ముందస్తు చర్యలు చేపట్టి కరువును సమర్థంగా ఎదుర్కోవాలని చెప్పారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడం, సాగునీటి వనరులను సమర్థంగా నిర్వహించడం ద్వారా రైతులకు గరిష్ఠ ప్రయోజనం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, చీఫ్ ఇంజనీర్లు హాజరయ్యారు.

శకునిని తలపిస్తున్న చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

జెడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను చించేయడం, మరోవైపు యథేచ్ఛగా సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్న ఎస్ఈసీ, చంద్రబాబు ప్రభుత్వ తీరును సాక్ష్యాధారాలతో ఎత్తిచూపుతూ నిప్పులు చెరిగారు. "స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరును తప్పు బడుతూ సుప్రీంకోర్టు తీవ్రమైన మొట్టికాయలు వేసినా చంద్రబాబులో కానీ, ఆయన ఆధ్వర్యంలో నడుస్తున్న రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) తీరులో కానీ ఎలాంటి మార్పు రాలేదు.

మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లకు మించి జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల సందర్భంగా టీడీపీ గూండాలు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారు. మహిళలని కూడా చూడకుండా చీరలు లాగి దుశ్శాసనపర్వానికి పాల్పడుతున్నా పట్టించుకునే వారులేరు. నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకుంటున్న టీడీపీ మూకలు, వారికి సహకరిస్తున్న పోలీసులు, ఎన్నికల అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా ఎన్నికలు సజావుగా జరుగుతున్నట్లు కోర్టులకు భ్రమ కల్పించేలా వైఎస్సార్‌సీపీ తరపున ఫేక్ నామిుినేషన్లు వేయిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాల్జేస్తున్నారు." అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

తొండి.. అన్యాయం..దౌర్జన్యం ఇదే చంద్రబాబు మార్క్ కుతంత్రం..

"రాష్ట్రంలో అన్నింటా విఫలమైన వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరు. అందుకే స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి, ఎలాగైనా గెలిచేందుకు అంతులేని అక్రమాలకు పాల్పడుతున్నారు. చంద్రబాబు రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చేశారు. ఎలాగైనా గెలవాలన్న ఆలోచనతో స్థానిక ఎన్నికల్లో అష్ట కుట్రలకు పాల్పడుతున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు సైతం యథేచ్ఛగా బేఖాతరు చేస్తున్నారు. ఎస్ఈసీ కానీ, చంద్రబాబు ప్రభుత్వం కానీ సుప్రీంకోర్టు ఆదేశాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అన్ని కుట్రలకు పితామహుడు చంద్రబాబే. ఆయన ఫోర్జరీ, మోసాలు, కుట్రలు స్థానిక ఎన్నికల్లో తారస్థాయికి చేరాయి. తొండి, అన్యాయం, దౌర్జన్యంతో స్థానిక ఎన్నికలు గెలవాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా పాతర వేస్తూ నియంతృత్వ ధోరణితో ముందుకెళ్తున్నారు.

వ్యవస్థ దిగజారిపోయింది..

స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు చేస్తున్న అక్రమాలపై గత ఆదివారం ప్రెస్‌మీట్‌లో అన్ని ఆధారాలు చూపడంతో పాటు, ఇక్కడ ఎస్ఈసీని కలిసి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేశాం. ఆ తర్వాత సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించి, అన్ని ఆధారాలు చూపడంతో, సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కి తీవ్ర స్థాయిలో మొట్టికాయలు వేసింది. నామినేషన్ వేయలేకపోయిన వారికి అవకాశం ఇవ్వాలని ఆదేశించింది. ఇవి పార్టీ పరంగా జరుగుతున్న ఎన్నికలు. అలాంటప్పుడు మా పార్టీ అభ్యర్థులతో నామినేషన్ వేయించమని అడిగితే, ఎదుటి పక్షం మాకు ఆ అవకాశం ఇవ్వడం లేదు. మా పార్టీ అభ్యర్థులను నామినేషన్ వేయనివ్వడం లేదు. అంటే వ్యవస్థ దిగజారిపోయింది అనేది వాస్తవం.

ఎందుకీ డ్రామాలు.. అబద్ధాలు?

సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చింది. అక్టోబరు 25వరకు తుది జాబితాలు ప్రకటించ వద్దని, నామినేషన్లు వేయలేకపోయిన వారికి మళ్లీ అవకాశం ఇవ్వాలని, అవసరమైతే జిల్లా కలెక్టరేట్ల వద్ద అందుకు ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. అభ్యర్థులకు స్వేచ్ఛగా నామినేషన్లు వేసే అవకాశం కల్పించాలని, వారికి పోలీస్ భద్రత కల్పించాలని, ఆ దిశలో ఏం చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. నామినేషన్ కేంద్రాల వద్ద సీసీటీవీ కవరేజీ ఏర్పాటు చేయాలని కూడా డీజీపీని ఆదేశించింది. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని నిర్దేశించింది. మా పార్టీ అభ్యర్థుల నామినేషన్లు వేయనిస్తే, అసలు గొడవే లేదు కదా? నిజంగా మీరు ప్రజలకు మంచి చేశామని అనుకుంటే, మా వాళ్లతో నామినేషన్లు వేయించే అవకాశం ఇచ్చి, ప్రజాతీర్పు కోరాలి. కానీ, ఆ పని చేయకుండా, మా వాళ్లను అడ్డుకోవడం ఏమిటి? మీరు ఓడిపోతారన్న భయంతోనే ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ఎన్నికలను బుల్డోజ్ చేయాలని చూస్తున్నారు కదా? అందుకే స్థానిక ఎన్నికల్లో జరుగుతున్న దారుణాలపై సుప్రీంకోర్టు చాలా లోతుగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. స్వేచ్ఛగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక విలువలలో భాగమని, ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలు లేకుండా చేస్తే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకుంటాయని స్పష్టం చేసింది.

చంద్రబాబు ఆదేశాలను పాటిస్తున్న ఎస్ఈసీ..

అసలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) సుప్రీంకోర్టు ఆదేశాలు పాటిస్తోందా? లేక చంద్రబాబు ఆదేశాలు పాటిస్తోందా? టీడీపీ దాడులు, పోలీసులు అడ్డుకోవడం వల్ల 19 మున్సిపాలిటీల్లో మేము నామినేషన్లు వేయలేకపోయామని సుప్రీంకోర్టుకు వెళ్లాం. వాటితో పాటు, మరో 4 మున్సిపాలిటీల్లో స్క్రూటినీ పేరుతో మా వాళ్ల నామినేషన్లు తిరస్కరించారు. అంటే మొత్తం 23 అర్బన్ లోకల్ బాడీస్‌లో పోటీ లేకుండా చేశారు. పుంగనూరు, రాయచోటి, పిడుగురాళ్ల, ఎర్రగుంట్ల, కమలాపురం, గురజాల, దాచేపల్లి, దర్శి, గుత్తి, మైదుకూరు, రాజంపేట, జమ్మలమడుగు, తిరుపతి, పులివెందుల, కడప, ప్రొద్దుటూరు, బద్వేలు, తాడిపత్రి, కనిగిరి, చిత్తూరు, నెల్లూరు, చిలకలూరిపేట, కనిగిరిలలో 15 చోట్ల ఏకంగా పోటీయే లేదు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులు కూడా లేరు. 8 చోట్ల నామినేషన్లకు అస్సలు అనుమతించలేదు. గురజాల, పిడుగురాళ్ల, దర్శి, రాయచోటి, కమలాపురం, ఎర్రగుంట్ల, మైదుకూరు, పుంగనూరులో నామినేషన్లు వేయనీయలేదు. 7 చోట్ల కొన్ని నామినేషన్లు పడ్డాయి. కానీ స్క్రూటినీ పేరుతో మళ్లీ అక్రమంగా చైర్మన్ అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించారు. దాచేపల్లి, కనిగిరి, బద్వేలు, రాజంపేట, ప్రొద్దుటూరు, గుత్తి, నగరి తదితర 15 చోట్ల చైర్మన్ అభ్యర్థి లేకుండా చేశారు. ఇంకా చిత్తూరు, నగరి, చిలకలూరిపేట, నెల్లూరులో స్క్రూటినీ పేరిట నామినేషన్లు తిరస్కరించారు.

శకునిని తలపిస్తున్న చంద్రబాబు..

చంద్రబాబూ.. మీరు ఎందుకింత తొండి. దౌర్జన్యం. అన్యాయం చేస్తున్నారు. మీకు ధైర్యముంటే ఈ ఎన్నికలు ఎదుర్కోవచ్చు కదా? అసలు ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు వీటిని ఎన్నికలు అంటారా? మహాభారతంలో శకునికి పాచికలు ఉండేవి. ఆయన కోరుకున్నట్లు నెంబర్లు వచ్చేవి. ఇక్కడ నీవు కూడా శకునిలా మారావు. నీ ఇష్టానుసారం ఎన్నికలను నిర్దేశిస్తున్నావు. ఎక్కడెక్కడ ఏం జరగాలో నీవే ఆదేశిస్తున్నావు. ఒక చోట తల (చైర్మన్) ఉండదు. కొన్ని చోట్ల కాళ్లు, చేతులు (వార్డు మెంబర్లు) ఉండవు. అంటే ఎక్కడా పూర్తిస్థాయిలో సక్రమంగా ఎన్నికలు జరగవు.

మా హయాంలో ఒక్క ఫిర్యాదైనా వచ్చిందా?

మీరు ప్రజలకు నిజంగా మంచి చేసి ఉంటే, వాటిని చూపి, మీ పనితీరు చూపి ఎన్నికల్లో ఓట్లు అడగాలి. మీరు ఆ పని చేయడం లేదు. కానీ, ఆ పని మేము చేశాం. మా హయాంలో ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్, ఆయన చంద్రబాబు నియమించిన వ్యక్తి. నాడు ఎన్నికల షెడ్యూల్ రాగానే, ఆయన ఇష్టానుసారం ఆఫీసర్లను బదిలీ చేశారు. అయినా మేం ఏమీ అనలేదు. ఎక్కడా ప్రజలకు మేలు చేయడంలో మేము వెనుకంజ వేయలేదు. ఎంతో మంచి చేశాం. అందుకే ఆ ఎన్నికల్లో విజయం సాధించాం. మేనిఫెస్టోలో చెప్పిన వాటిలో 95 శాతం అమలు చేసి చూపాం. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చాం. అందుకే ఆ ఎన్నికల్లో మేము 86 శాతం విజయం సాధించాం. కానీ ఈరోజు అంతా మోసం. సూపర్ సిక్స్ లేవు. ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. నాడు సంతకాలు చేసి ఇంటింటికీ పంపించిన బాండ్లు ఒట్టివే అయ్యాయి. దీంతో ఎక్కడికక్కడ ప్రజలు నిలదీసే పరిస్థితి. అందుకే ఈ స్థానిక ఎన్నికలు జరగనివ్వకుండా, అన్నీ ఏకగ్రీవం అయ్యేలా తొండి, దౌర్జన్యం, అన్యాయం చేస్తున్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్లలోనూ అదే తీరు..

అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసేలా తగిన భద్రత కల్పించాలని, ఏర్పాట్లు చేయాలని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ఆదేశించినా, అది అమలు చేయకుండా బరి తెగిస్తున్నారు. జంగిల్‌రాజ్ నడుపుతున్నారు. ఇక్కడ నారాసుర రక్త చరిత్ర కొనసాగుతోంది. ఎంపీటీసీలకు సంబంధించి రాష్ట్రంలోని 659 మండలాల్లో 101 మండలాల్లో జీరో నామినేషన్లు. అక్కడా అదే పద్ధతి. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సమయంలో ఏం చేశారో.. ఇప్పుడూ అదే చేస్తున్నారు. నామినేషన్ కేంద్రాల్లో టీడీపీ మనుషులు ఉంటారు. వారికి పోలీసులు అండగా ఉంటారు. అక్కడికి మా పార్టీ వారు పోగానే అడ్డుకుంటున్నారు. చేతిలో నుంచి నామినేషన్ పత్రాలు లాగేసుకుంటున్నారు. చింపేస్తున్నారు. ఎవరైనా నామినేషన్ వేస్తే, చివరకు ఆర్ఓ (రిటర్నింగ్ అధికారి) చేతిలో నుంచి నామినేషన్ పత్రాలు లాక్కుని చింపేస్తున్నారు. మరో 70 మండలాల్లో 5 నామినేషన్ల కంటే తక్కువ పడ్డాయి. జడ్పీటీసీలకు సంబంధించి 227 మండలాల్లో నామినేషన్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. స్థానిక ఎన్నికల సందర్భంగా మా వారిపై జరుగుతున్న దాడులకు ప్రధాన కారణం.. సీఎం చంద్రబాబు. ఆయన చెప్పినట్లు ఆడుతున్న పోలీసులు. ఇతర అధికారులు. మరి వారిని బాధ్యతల నుంచి తప్పించకుండా, నిష్పక్షపాతంగా ఎన్నికలు ఎలా జరుగుతాయి? చంద్రబాబు ఒకప్పుడు పోలింగ్ కేంద్రాలను రిగ్గింగ్ చేయడం చూశాం. ఇప్పుడు ఏకంగా నామినేషన్ కేంద్రాల రిగ్గింగ్‌కు దిగజారారు. మనం గతంలో పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా పోలింగ్ కేంద్రాల రిగ్గింగ్ చూశాం.

ముంచుకొస్తున్న 'అర్ణబ్' తుపాను

అమరావతి

రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడి ఆదివారానికి వాయుగుండంగా, సోమవారం నాటికి తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. తుపానుగా మారితే దీనికి అర్ణబ్ అని పేరు పెడతారు. తుపానుగా మారిన తర్వాత ఇది ఉత్తరాంధ్ర, దానికి ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా తీరాల వైపు కదిలి విశాఖ పరిసరాల్లోనే తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలపై ఎక్కువగా కోస్తా జిల్లాలపై ఓ మోస్తరుగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు అరేబియా సముద్రంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం తమిళనాడు వరకూ విస్తరించి ఉంది. ఇది ప్రస్తుతం ఆవర్తనంగానే కొనసాగుతోంది. అది బలహీనపడితే అర్ణబ్ తుపాను ఇంకా బలపడి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఒకవేళ అది అలాగే కొనసాగితే అర్ణబ్ తుపాను తీవ్ర తుపానుగా మారే అవకాశం తగ్గుతుందని వెల్లడించారు.

వచ్చే 3 రోజుల్లో వర్షాలు కురిసే జిల్లాలు..

దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళ, బుధవారాల్లో తుపాను ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. శనివారం అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో .. ఆదివారం అల్లూరి, పోలవరం, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయి. సోమవారం రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి.

27, 28 తేదీల్లో..

27న విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల అత్యంత భారీ వర్షాలు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి, కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. బుధవారం అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పలుచోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మున్యం, విజయనగరం, విశాఖ, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.కాగా, శుక్రవారం కర్నూలు జిల్లా దూదెకొండలో 6.8 సెంటీమీటర్ల అత్యధిక వర్షం కురిసింది.

తాడికొండలో భారీ వర్షం

అమరావతికి నిలిచిన రాకపోకలు

తాడికొండలో శుక్రవారం భారీ వర్షం కురవడంతో వాగులు పొంగి పొర్లాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమై జనాలు అవస్థలు పడ్డారు. తాడికొండ నుంచి తుళ్లూరు వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో అమరావతికి రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 4 గంటలు అమరావతికి వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చే విద్యార్థులు, చిన్నారులు ఇంటికి వెళ్లేందుకు తల్లిదండ్రులకు ఫోన్‌లు చేసి పిలిపించుకొని వర్షం, వరద నీటిలో నడిచి వెళ్లారు. తాడికొండ నుండి తుళ్లూరు వరకు అధ్వాన్నంగా ఉన్న రహదారిని గతేడాది పురపాలక శాఖ మంత్రి నారాయణ పరిశీలించి మరమ్మతులు చేస్తామని చెప్పారు. కానీ ఆచరణలో మాత్రం అది అమలుకు నోచలేదు.

ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం



రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. 659 జడ్పీటీసీ స్థానాలు, 9,829 ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు ఇవాళ సాయంత్రం 5 గంటలకు గడువు ముగిసింది. దీంతో ఈనెల 25న ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల పరిశీలన, తుది జాబితా ప్రకటన ఉంటుంది. రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. నేడు చివరిరోజు ప్రధాన పార్టీల అభ్యర్థులు కోలాహలంగా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది. చీరాలలో టీడీపీ, వైఎస్సార్సీపీ అభ్యర్థులు ర్యాలీగా వచ్చి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు వేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు మద్దతుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నామినేషన్ కేంద్రం వద్దకు వచారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలో 7 మండలాల్లో ఎంపీటీసీ నామినేషన్లు పర్వం ప్రశాంతంగా సాగింది. కౌతాళంలో నామినేషన్ల దాఖలు కేంద్రాల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ నామినేషన్ దాఖలు చేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు శ్రీరామ్‌తో కలిసి నామినేషన్‌కు వెళ్లారు.

పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో

సుప్రీంకోర్టు ఆదేశాలతో పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్ దాఖలు సమయం పొడిగించడంతో కడప జిల్లా మైదుకూరులో వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో నామినేషన్ కేంద్రం వద్దకు వచ్చి నామపత్రాలు సమర్పించారు. కడప జిల్లా వేంపల్లిలో నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్సీపీ శ్రేణులను విడాలమిట్ట కాలేజీ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో నామినేషన్ వేసేందుకు వెళ్లనీయడం లేదంటూ పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. రహదారిపై బైటాయించారు. నామినేషన్ కేంద్రం వద్ద గుంపులు గుంపులుగా వెళ్లడం నిషేధమని అభ్యర్థి తనతో పాటు మరో ఇద్దరినీ అనుమతిస్తామని పోలీసులు సర్దిచెప్పారు. నామపత్రాలు సమర్పించే అభ్యర్థులను క్యూ లైన్ ద్వారా ఒక్కొక్కరిని లోపలికి పంపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ముంచంగిపుట్టు మండలంలో నామినేషన్లు కోలాహలంగా సాగింది. అనకాపల్లి జిల్లా రోలుగుంట, రావికమతం, మాకవరపాలెం, గొలుగొండ ప్రాంతాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

అంతకుముందు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు వేసేందుకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఫిర్యాదులు వస్తే వెంటనే వారిని కాంటాక్ట్ చేసి నామినేషన్ వేసేందుకు అవసరమైన రక్షణ కల్పించాలని రిటర్నింగ్ అధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎస్పీలు, ఆర్వోలు గడువులోగా నామినేషన్లు వేయించేలా చూడాలని ఆదేశించింది. ఆయా జిల్లాల ఎస్పీలు, పోలీసులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేసింది.

అదితి రావు హైదరీ, సిద్ధార్థ్‌తో ఇంద్రియా 'ఫెస్టివల్ ఆఫ్ లవ్' ప్రచారం




విజయవాడ, మహానగర్

ఆదిత్య బిర్లా జ్యువెలరీకి చెందిన ఇంద్రియా, దీపావళి సందర్భంగా నటి అదితి రావు హైదరీ, సిద్ధార్థ్ నటించిన 'ఫెస్టివల్ ఆఫ్ లవ్' ప్రచారాన్ని ఆవిష్కరించింది. పండుగ వేడుకల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలకు ఉన్న ప్రాధాన్యతను ఈ ప్రచారం చాటిచెబుతుంది. దీపావళి ఏర్పాట్లలో బిజీగా ఉన్న జంట మధ్య చోటుచేసుకునే సరదా సంభాషణలు, చిన్నచిన్న ప్రేమ వ్యక్తీకరణలను ఇందులో చూపించారు. ఈ ప్రచారం ద్వారా ఆభరణాలను అలంకరణకే పరిమితం చేయకుండా, భావోద్వేగాలను వ్యక్తపరిచే సాధనాలుగా ఇంద్రియా పరిచయం చేస్తోంది. సంస్థ సీఈఓ సందీప్ కోహ్లి మాట్లాడుతూ, వినియోగదారులతో భావోద్వేగ అనుబంధాన్ని పెంపొందించేందుకు ఈ ప్రచారం దోహదపడుతుందని తెలిపారు. మార్కెటింగ్ విభాగాధిపతి శాంతి స్వరూప్ పాండా, సృజనాత్మక రూపకల్పనలో భాగస్వాములు పండుగలలోని ఆత్మీయ క్షణాలను సహజంగా ఆవిష్కరించామని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా ఇంద్రియా 22 క్యారెట్ల బంగారంతో రూపొందించిన 'పద్మిక' పండుగ ఆభరణాల కలెక్షన్‌ను కూడా విడుదల చేసింది. లక్ష్మీదేవి, కమలం, సంపద, శుభారంభాల స్ఫూర్తితో రూపొందించిన ఈ కలెక్షన్‌లో నెక్లెస్‌లు, చెవిరింగులు, గాజులు ఉన్నాయి. సంప్రదాయ గులాబీ మీనాకారీ కళను ఆధునిక డిజైన్లతో మేళవించి ఈ ఆభరణాలను రూపొందించారు.

భారతదేశంలో విలియం గ్రాంట్ అండ్ సన్స్ విస్తరణ

విజయవాడ, మహానగర్



స్వతంత్ర, కుటుంబ యాజమాన్యంలోని గ్లోబల్ స్పిరిట్స్ కంపెనీ విలియం గ్రాంట్ అండ్ సన్స్ భారతదేశంలో తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రవేశంతో గ్లెన్‌ఫిడిక్ 12, 15 ఏళ్ల సింగిల్ మాల్ట్ విస్కీలు, మంకీ షోల్డర్, హెండ్రిక్స్ జిన్, గ్రాంట్స్ విస్కీ వంటి అంతర్జాతీయ బ్రాండ్లు రాష్ట్రంలో అందుబాటులోకి రానున్నాయి. తొలిదశలో కీలక పట్టణాలు, వాణిజ్య కేంద్రాల్లో ఎంపిక చేసిన రిటైల్ దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్ల ద్వారా ఉత్పత్తుల లభ్యతను పెంచనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా విస్తరణ చేపట్టనున్నారు. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పంపిణీని బలోపేతం చేయడం, ప్రీమియం స్పిరిట్స్ విభాగంలో తమ ఉనికిని పెంచుకోవడం ఈ వ్యూహంలో భాగమని కంపెనీ తెలిపింది. విలియం గ్రాంట్ అండ్ సన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కార్తిక్ మొహింద్రా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ తమ వ్యాపార విస్తరణలో కీలకమైన మార్కెట్‌గా నిలుస్తుందని, బలమైన వాణిజ్య భాగస్వామ్యాలు, సరైన ఉత్పత్తుల ఎంపికతో బ్రాండ్లను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కంపెనీ ఇండియా సేల్స్ హెడ్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ, పంపిణీదారులు, రిటైలర్లు, హాస్పిటాలిటీ భాగస్వాములతో కలిసి పనిచేస్తూ వినియోగదారుల స్పందనకు అనుగుణంగా మార్కెట్‌ను విస్తరిస్తామని తెలిపారు.

ప్రథమార్ధంలో 26.5 శాతం వృద్ధి సాధించిన ఐసీఐసీఐ లైఫ్



గుంటూరు, మహానగర్

ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ 2027 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో పన్నుల అనంతర లాభాన్ని (పీఏటీ) వార్షిక ప్రాతిపదికన 26.5 శాతం పెంచుకుని రూ.760 కోట్లకు చేర్చింది. న్యూ బిజినెస్ ప్రీమియం 25 శాతం వృద్ధితో రూ.11,821 కోట్లకు, న్యూ బిజినెస్ విలువ (వీఎన్‌బీ) 22.3 శాతం పెరిగి రూ.1,283 కోట్లకు చేరాయి. వీఎన్‌బీ మార్జిన్ 26 శాతంగా నమోదైంది. రిటైల్ ప్రొటెక్షన్ విభాగం 47.2 శాతం, యాన్యుటీ విభాగం 50 శాతం వృద్ధి చెందడంతో రిటైల్ సమ్ అష్యూర్డ్ 34.9 శాతం పెరిగి రూ.2.32 లక్షల కోట్లకు చేరింది. కస్టమర్ అవసరాలకు అనుగుణమైన ఉత్పత్తులు, విస్తృత పంపిణీ వ్యవస్థతోపాటు ప్రొటెక్షన్, యాన్యుటీ విభాగాలపై దృష్టి కొనసాగిస్తామని సంస్థ సీవోవో సిద్ధార్థ మిశ్రా తెలిపారు. సమీక్షా కాలంలో క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి 99.3 శాతంగా నమోదైంది. రూ.2,627 కోట్ల డెత్ క్లెయిమ్‌లను, రూ.8,634 కోట్ల మెచ్యూరిటీ, సర్వైవల్ బెనిఫిట్లను చెల్లించింది. సేవింగ్స్ పాలసీల్లో 54 శాతాన్ని అదే రోజు జారీ చేసింది. జీఎస్‌టీ మినహాయించి కాస్ట్-టు-ప్రీమియం నిష్పత్తి 18.3 శాతానికి తగ్గింది. 25 ఏళ్ల ప్రస్థానంలో భాగంగా కంపెనీ పేరు ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్‌గా మార్చినట్లు ప్రకటించింది.

స్థానిక ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లను పరిశీలించిన కలెక్టర్ జి. లక్ష్మీశ





జగ్గయ్యపేట/నందిగామ/మైలవరం, మహానగర్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం జగ్గయ్యపేట ఎస్‌జీఎస్ కళాశాల యూజీసీ బ్లాక్, కంచికచర్ల మార్కెట్ యార్డ్, కొండపల్లి జెడ్పీ పాఠశాల తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లను రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనాలు, ప్రాంగణాలు, గదుల్లో చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించి, కౌంటింగ్‌కు అనువుగా నేలపై ఏర్పాటు చేసిన నంబర్ల గ్రిడ్లు, మార్కింగ్‌లను పరిశీలించారు. కౌంటింగ్ హాళ్లలో టేబుళ్ల సంఖ్య, వాటి మధ్య దూరం, అధికారులు, సిబ్బంది రాకపోకలకు అనువైన మార్గాలు, ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలపై అధికారులకు సూచనలు చేశారు. అధికారులు రూపొందించిన లేఅవుట్ మ్యాప్‌లు, నివేదికలను పరిశీలించి, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాత్కాలిక మరుగుదొడ్లతో పాటు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని, ప్రవేశ ద్వారాలు స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవనాల చుట్టూ, కౌంటింగ్ కేంద్రాల పరిధిలో బారికేడింగ్, ఫెన్సింగ్ ఏర్పాట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలోకి ప్రవేశించే అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేసి, రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రత, మౌలిక సదుపాయాలు, కౌంటింగ్ హాళ్ల లేఅవుట్ తదితర అంశాల్లో నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తూ అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో నందిగామ ఆర్డీవో జి. అనిల్ కుమార్, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, జగ్గయ్యపేట తహసీల్దార్ ఎస్. శిరీష, మున్సిపల్ కమిషనర్ దుర్గాప్రసాద్, ఎంపీడీవో అరుణ, కంచికచర్ల తహసీల్దార్ నరసింహారావు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ శ్రీనివాసమూర్తి, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు బ్యాంకుల ప్రోత్సాహం అత్యంత కీలకం

- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

విజయవాడ, మహానగర్



స్వయం సహాయక సంఘాల మహిళల సమగ్ర వికాసానికి, గ్రామీణ మహిళా సాధికారతకు బ్యాంకులు అందిస్తున్న ఆర్థిక సహకారం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. పున్నమి ఘాట్‌లో జరుగుతున్న జాతీయ సారస్ ఆజీవిక మేళా 2026లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "సంవాద్ టు సమృద్ధి, ఎస్‌హెచ్‌జీ రుణాల నుంచి లక్షపతి దీదీ వరకు" ముఖాముఖి సదస్సులో ఆయన ప్రసంగించారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు, సూక్ష్మ వ్యాపారాలను బలోపేతం చేసుకునేందుకు బ్యాంకింగ్ రంగం నిరంతర తోడ్పాటు అందించాలని సూచించారు. గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరుస్తూ స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి విశేష సేవలందిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ చీ=నావీ జాతీయ సమన్వయకర్త అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఎస్‌హెచ్‌జీ--బ్యాంక్ రుణాల అనుసంధానంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా ఉందని, ఢిల్లీ వెలుపల తొలిసారిగా జాతీయ సరస్ మేళాను ఏపీలో నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. అనంతరం యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 5 లక్షలకు పైగా సంఘాలకు రూ.33,212 కోట్ల రుణాలు అందించామని, 'యూనియన్ లక్షపతి దీదీ పథకం' కింద అర్హులైన మహిళా పారిశ్రామికవేత్తలకు రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు అందజేస్తున్నామని వివరించారు. సదస్సులో ఏజీఎంలు మహేష్, శ్రీనివాస్, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచారరావు, అదనపు డైరెక్టర్ వై. రమ స్వయం సహాయక సంఘాలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ చట్టాల అమల్లో నిర్లక్ష్యానికి తావులేదు

అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం

సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర నిఘాకు చర్యలు

ఎక్సైజ్ కమిషనర్ సీహెచ్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ

విజయవాడ, మహానగర్



అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని.. ఎక్సైజ్ చట్టాలను పటిష్టంగా అమలుచేయనున్నట్లు ఎక్సైజ్ కమిషనర్ సీహెచ్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ అన్నారు. నగరంలోని కరెన్సీ నగర్‌లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఇందులో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ మద్యం దుకాణాలు, బార్ల నిర్వహణలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా తనిఖీలు నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అక్రమ కార్యకలాపాలను గుర్తించడంలో నిర్లక్ష్యం వహించకుండా, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం రవాణా కాకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం సరఫరాను అడ్డుకునేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యాలయ డిప్యూటీ కమిషనర్ వివేక్, విజయవాడ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ లావణ్య, ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, రెండు జిల్లాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎక్సైజ్ కమిషనర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్.. గొల్లపూడిలోని శ్రీసాయి కృష్ణ వైన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మద్యం దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అక్రమ విక్రయాలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కూటమి ఏకత్రాటి మీద కలిసి పోటీ చేస్తుంది

అరమరికలు లేకుండా ఏకాభిప్రాయంతో ముందుకు వెళుతున్నాం

జనసేన పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త మండలి వెంకట్రామ్

అవనిగడ్డ, మహానగర్



నియోజకవర్గంలో కూటమి ఏకత్రాటి మీద కలిసి పోటీ చేస్తుందని జనసేన పార్టీ మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్త మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభ్యర్థుల ఎంపిక అంశంలో ఎటువంటి అపోహలకు తావు లేదన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి విక్కుర్తి శ్రీనివాసరావుతో తాము పరస్పరం చర్చించుకుని ప్రజాదరణ కలిగిన వారిని అభ్యర్థులుగా నిలబెట్టడానికి ఎలాంటి అరమరికలు లేకుండా ఏకాభిప్రాయంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. చాలామంది ఆశావహులు నామినేషన్లు వేశారని, వారితో చర్చించి ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఉపసంహరణ తర్వాత, కూటమి అభ్యర్థులను ప్రకటించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, కలసికట్టుగానే ముందుకు వెళ్లి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించి కూటమి అభ్యర్థులకు అఖండ విజయాన్ని చేకూరుస్తారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

నిత్య అన్నదానానికి రూ.50వేలు విరాళం

మోపిదేవి, మహానగర్



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి భక్తులు విరాళం అందచేశారు. దేవస్థానంలో భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమానికి విజయవాడకు చెందిన భక్తుడు చినమూరి సదాశివ రెడ్డి రూ.50వేలు విరాళాన్ని దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావుకు అందచేశారు.

క్రాంప్టన్ నుంచి అమియో చాప్ ఎన్ పీల్ ఆవిష్కరణ

విజయవాడ:



రోజువారీ వంట పనులను సులభతరం చేసే లక్ష్యంతో క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ అమియో చాప్ ఎన్ పీల్ అనే బహుళ ప్రయోజన వంటగది ఉపకరణాన్ని ఆవిష్కరించింది. వెల్లుల్లి తొక్క తీయడం, కూరగాయలు తరగడం, పదార్థాలను గిలకొట్టడం వంటి పనులను ఒకే ఉపకరణంతో నిర్వహించేలా దీనిని రూపొందించింది. తీరికలేని దినచర్యలు, పరిమిత వంటగది స్థలం ఉన్న కుటుంబాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని సంస్థ తెలిపింది. వెల్లుల్లి రెబ్బలను నేరుగా తాకకుండా తొక్క తీయడంతో పాటు, పదార్థాలను వేగంగా, సమానంగా తరగడానికి ఈ ఉపకరణం సహాయపడుతుంది. పారదర్శక గిన్నె ద్వారా ఆహార తయారీ ప్రక్రియను గమనించవచ్చని, విడదీయగల భాగాల వల్ల శుభ్రపరచడం సులభమవుతుందని పేర్కొంది. ఈ ఆవిష్కరణపై క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ కిచెన్ అప్లయన్సెస్ విభాగాధిపతి ఆనంద్ కుమార్ ఎన్ మాట్లాడుతూ, రోజువారీ వంటలో చిన్నచిన్న తయారీ పనులకే ఎక్కువ సమయం, శ్రమ వెచ్చించాల్సి వస్తోందన్నారు. ఈ పనులన్నింటినీ ఒకే ఉపకరణంలోకి తీసుకురావడం ద్వారా వంట తయారీని సులభతరం చేయడమే అమియో చాప్ ఎన్ పీల్ లక్ష్యమని వివరించారు. వంటగది స్థలం, రోజువారీ అవసరాలకు అనుగుణంగా బహుళ ప్రయోజనాలను అందించేలా దీనిని రూపొందించినట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణతో క్రాంప్టన్ తన వంటగది ఉపకరణాల శ్రేణిని మరింత విస్తరించింది. అమియో చాప్ ఎన్ పీల్ రిటైల్ దుకాణాలు, ఆన్‌లైన్ విక్రయ వేదికలపై రూ.2,999 ధరకు అందుబాటులో ఉంది. దీనికి రెండేళ్ల వారంటీతో పాటు గిలకొట్టే పరికరం, వెల్లుల్లి తొక్క తీసే పరికరం, వినియోగదారు సూచిక, వారంటీ కార్డును అందిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.

మళ్లీ చెలరేగుతున్న మాఫియా

ముంబైలో బాలీవుడ్ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న వరుస కాల్పుల ఘటనలు సినీ పరిశ్రమలో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. నటుడు టైగర్ ష్రాఫ్‌పై జరిగిన దాడి ఈ భయాలను మరింత పెంచింది. గతంలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ నివాసం, ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి ఇల్లు, రాజకీయ నాయకుడు బాబా సిద్ధిఖీపై జరిగిన దాడులను పరిశీలిస్తే.. కొన్ని ఘటనల్లో సల్మాన్ ఖాన్‌తో ఉన్న సంబంధాలను కారణంగా చూపుతూ బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో ముంబైలో సినీ ప్రముఖుల భద్రత మరోసారి చర్చనీయాంశమైంది.ముంబైలోని జూహు ప్రాంతంలో ఆదివారం సాయంత్రం నటుడు టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిగినట్లు వచ్చిన వార్తలు కలకలం రేపాయి. ఈ ఘటనలో టైగర్ ష్రాఫ్‌కు ఎలాంటి గాయాలు కాలేదని, ఆయన డ్రైవర్ గాయపడినట్లు పోలీసులు తెలిపినట్లు కథనాలు వెల్లడించాయి. ఘటన అనంతరం బయటకు వచ్చిన ఓ ఆడియో రికార్డింగ్‌లో అనిల్ పండిట్ అనే వ్యక్తి తనను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవాడిగా చెప్పుకున్నట్లు సమాచారం.సల్మాన్ ఖాన్‌తో కలిసి పనిచేసేవారిని, తమకు అనుకూలంగా వ్యవహరించనివారిని లక్ష్యంగా చేసుకుంటామంటూ ఆ ఆడియోలో హెచ్చరికలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడి వెనుక హర్మన్ సంధు కూడా ఉన్నట్లు అనిల్ పండిట్ పేరును ప్రస్తావించినట్లు సమాచారం. 2024 అక్టోబర్ 12న మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ బాంద్రాలోని తన కుమారుడి కార్యాలయం సమీపంలో కాల్పులకు గురయ్యారు. ముగ్గురు దుండగులు ఆయనపై కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడిన సిద్ధిఖీని లీలావతి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించారు.బాబా సిద్ధిఖీకి బాలీవుడ్ ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ముఖ్యంగా సల్మాన్ ఖాన్‌తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ హత్యకు తామే బాధ్యులమంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొన్న శుభమ్ లోంకర్ పేరుతో సోషల్ మీడియాలో పోస్టు వెలువడింది. సల్మాన్ ఖాన్‌కు మద్దతుగా నిలిచేవారికి హెచ్చరికలు జారీ చేస్తూ అందులో వ్యాఖ్యలు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో టైగర్ ష్రాఫ్ ఘటనకు, బాబా సిద్ధిఖీ హత్యకు మధ్య కొన్ని పోలికలు కనిపిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే, రెండు ఘటనల వెనుక ఒకే విధమైన ఉద్దేశం ఉందా? వాటి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉందా? అనే విషయాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.2024 ఏప్రిల్ 14న ముంబైలోని బాంద్రాలో ఉన్న సల్మాన్ ఖాన్ నివాసం గెలాక్సీ అపార్ట్‌మెంట్స్ వెలుపల బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో విక్కీ గుప్తా, సాగర్ పాల్ అనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆయుధాల సరఫరాకు సంబంధించి అనుజ్ థాపన్‌ను కూడా అరెస్టు చేశారు. అయితే 2024 మే 1న పోలీసు కస్టడీలో ఉండగా అతడు మరణించాడు. ఈ ఘటనపై కూడా పలు అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమయ్యాయి.సల్మాన్ ఖాన్‌పై దాడికి సంబంధించి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తులు బాధ్యత వహించినట్లు ప్రకటించారని వార్తలు వెలువడ్డాయి. సల్మాన్ ఖాన్‌పై గతంలో కూడా బెదిరింపు లేఖలు, ఈ-మెయిళ్లు వచ్చినట్లు పోలీసు రికార్డుల్లో ప్రస్తావించబడింది. పన్వేల్‌లోని ఆయన ఫామ్‌హౌస్ పరిసరాల్లోనూ అనుమానాస్పద కదలికలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తులు సల్మాన్ ఖాన్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి కృష్ణజింకల వేట కేసును ప్రస్తావిస్తున్నారు.. కృష్ణజింకలను పవిత్రంగా భావించే బిష్ణోయ్ సమాజ విశ్వాసాలను ఈ వివాదానికి కారణంగా చూపుతున్నారు.బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్‌కు సన్నిహితంగా ఉన్నారని భావించే ఇతర ప్రముఖులపై కూడా దాడులు జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. 2026 ఫిబ్రవరిలో జూహులోని ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి నివాసం వద్ద కాల్పులు జరిగాయి. ఈ ఘటనకు సంబంధించి శుభమ్ లోంకర్ పేరుతో వచ్చిన ఆరోపణలు, హర్మన్ సంధు పేరు ప్రస్తావన మరోసారి చర్చకు దారితీశాయి.ఇదే సమయంలో కెనడాలోని సర్రేలో హాస్యనటుడు కపిల్ శర్మకు చెందిన కేఫ్‌పై 2025 జూలై నుంచి పలుమార్లు కాల్పులు జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి. సల్మాన్ ఖాన్‌ను తన నెట్‌ఫ్లిక్స్ కార్యక్రమానికి ఆహ్వానించడమే ఈ దాడులకు కారణమని గ్యాంగ్‌తో సంబంధం ఉన్న వ్యక్తి పేర్కొన్నట్లు నివేదికలు వెల్లడించాయి.టైగర్ ష్రాఫ్ ఘటనకు సంబంధించి ఆడియోలో పేర్లు వినిపించిన వ్యక్తులు అమెరికాలో ఉన్నట్లు పోలీసు వర్గాలను ఉటంకిస్తూ వార్తలు పేర్కొన్నాయి. మరోవైపు, బాబా సిద్ధిఖీ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొన్న అన్మోల్ బిష్ణోయ్‌ను 2025 నవంబర్‌లో అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అరెస్టు చేసినట్లు నివేదికలు తెలిపాయి. అతడు పలు కేసులను ఎదుర్కొంటున్నాడు. ఈ పరిణామాలు నేర ముఠాల కార్యకలాపాలు, వాటి అంతర్జాతీయ సంబంధాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి.ఒకవైపు ప్రముఖ నటులు, దర్శకులు, నిర్మాతలకు బెదిరింపులు రావడం.. మరోవైపు వారి నివాసాలు, వ్యాపార సంస్థల వద్ద కాల్పుల ఘటనలు చోటుచేసుకోవడం ముంబై పోలీసులకు సవాలుగా మారింది. తాజా ఘటనల నేపథ్యంలో సినీ ప్రముఖుల నివాసాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం.టైగర్ ష్రాఫ్ ఘటనతో బాలీవుడ్‌లో భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్‌తో సంబంధాలను ప్రస్తావిస్తూ బెదిరింపులు చేస్తున్నారనే ఆరోపణలు నిజమా? ఈ దాడుల వెనుక ఒకే నెట్‌వర్క్ ఉందా? అనే ప్రశ్నలకు పోలీసుల దర్యాప్తే సమాధానం చెప్పాల్సి ఉంది.

అసమాన విన్యాసాలు.. ఆకట్టుకున్న ఆక్టోపస్ కమాండోలు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ప్రత్యేక ప్రదర్శన





విజయవాడ, మహానగర్

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు చెందిన ప్రత్యేక ఉగ్రవాద నిరోధక దళం ఆక్టోపస్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో ఓపెన్ హౌస్, ప్రత్యేక సామర్థ్య ప్రదర్శన నిర్వహించారు. ఆక్టోపస్ ఆపరేషన్స్ ఐజీ సీహెచ్. శ్రీకాంత్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమాండోలు తమ వృత్తిపరమైన నైపుణ్యాలు, క్రమశిక్షణ, సమన్వయం, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఉగ్రవాద దాడులను ఎదుర్కోవడం, భవనాల్లో బందీలుగా ఉన్నవారిని రక్షించడం వంటి పరిస్థితులను అనుకరిస్తూ పలు విన్యాసాలు నిర్వహించారు. తాళ్ల సహాయంతో భవనాలపైకి చేరుకోవడం, మాన్యువల్ క్లైంబింగ్, స్పీడ్ రాపెల్లింగ్, అబ్సెలింగ్, స్పైడర్ టెక్నిక్, వాల్ డ్రాప్, స్లైడింగ్ విత్ మిడిల్ డ్రాప్ వంటి ప్రత్యేక నైపుణ్యాలను ప్రదర్శించారు. వాహనంలో బందీలుగా ఉన్నవారిని రక్షించే విధానాన్ని వివరించే సిమ్యులేటెడ్ సెడాన్ అసాల్ట్ ప్రదర్శన



ఆకట్టుకుంది. ఉగ్రవాద ముప్పులను ఎదుర్కోవడంలో వేగవంతమైన స్పందన, బృందాల సమన్వయం, నిరంతర శిక్షణ ప్రాముఖ్యతను ఈ విన్యాసాలు చాటిచెప్పాయి. ఆక్టోపస్ బాంబు నిర్వీర్యకరణ బృందం అనుమానాస్పద పేలుడు పదార్థాలను గుర్తించడం, పరిశీలించడం, సురక్షితంగా నిర్వీర్యం చేసే విధానాలను ప్రదర్శించింది. రిమోట్ ఆపరేటెడ్ వెహికల్, వాటర్ జెట్ డిస్రప్టర్ వంటి ఆధునిక పరికరాల వినియోగాన్ని వివరించింది. అనంతరం కమాండోలు క్లోజ్ క్వార్టర్ కాంబాట్ నైపుణ్యాలను ప్రదర్శించగా, ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ కే9 శునకాలు అడ్డంకులను అధిగమించడం, హ్యాండ్లర్లతో సమన్వయంతో పనిచేయడం వంటి విన్యాసాలు నిర్వహించాయి. ఆక్టోపస్ దళం గతంలో నిర్వహించిన ఆపరేషన్ పుట్టర్ (2013), రాయచోటి వద్ద 2025లో చేపట్టిన బాంబు నిర్వీర్యకరణ చర్యలు, విజయవాడలో నిర్వహించిన ఆపరేషన్ రెడ్ వెబ్ వంటి ఆపరేషన్లను ఈ సందర్భంగా ప్రస్తావించారు. జాతీయ స్థాయి స్నైపర్ పోటీలు, నేషనల్ జాయింట్ కౌంటర్ టెర్రరిస్ట్ ఎక్సర్‌సైజ్, జాయింట్ కౌంటర్-ఐఈడీ ఎక్సర్‌సైజ్‌లతో పాటు అంతర్జాతీయ పోలీస్ ఫైరింగ్ పోటీల్లో దళం సాధించిన విజయాలను వివరించారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు ప్రత్యేక పోలీస్ దళాల విధులు, ఉగ్రవాద నిరోధక చర్యలు, అత్యవసర సమయాల్లో స్పందించే విధానాలు, ఆధునిక పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రజల భద్రతను పరిరక్షించడం, ఉగ్రవాద ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కోవడం, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో స్పందించడం కోసం ఆక్టోపస్ దళం నిరంతరం సిద్ధంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్‌కు వరుసగా మూడో ఏడాది ఉత్తమ పని ప్రదేశం గుర్తింపు



విజయవాడ

ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ వరుసగా మూడో ఏడాది 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' ధ్రువీకరణను పొందింది. ఉద్యోగుల అభిప్రాయాలు, సంస్థలోని పని సంస్కృతి, ఉద్యోగుల అనుభవాలపై నిర్వహించిన అంచనా ఆధారంగా ఈ గుర్తింపును అందించినట్లు సంస్థ వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా పని ప్రదేశాల సంస్కృతి, ఉద్యోగుల అనుభవాలను అంచనా వేసే గ్రేట్ ప్లేస్ టు వర్క్ సంస్థ, ఉద్యోగుల విశ్వాసం, భాగస్వామ్యం, రోజువారీ పని అనుభవాలను పరిశీలించి ఈ ధ్రువీకరణను అందించింది. 2023లో తొలిసారిగా ఈ గుర్తింపు పొందిన ఎల్‌జీ ఇండియా, ఉద్యోగుల వృత్తిపరమైన అభివృద్ధి, మెరుగైన పని వాతావరణం, పరస్పర సహకారానికి ప్రాధాన్యమిస్తూ ఈ గుర్తింపును కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జూ జియోన్ మాట్లాడుతూ, వరుసగా మూడో ఏడాది ఈ గుర్తింపు లభించడం సంస్థ మానవ వనరుల నిర్వహణ విధానాలకు నిదర్శనమన్నారు. ఉద్యోగులే సంస్థ అభివృద్ధికి ప్రధాన బలమని, విశ్వాసం, గౌరవం, పరస్పర సహకారంతో కూడిన పని సంస్కృతి వారి సామర్థ్యాన్ని వెలికితీసేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉద్యోగుల అభిప్రాయాలకు ప్రాధాన్యమిస్తూ, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సంస్థ పురోగతికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంపై నిరంతరం దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అనురాగ్ గుప్తా మాట్లాడుతూ, ఉద్యోగులకు ప్రాధాన్యమిచ్చే పని వాతావరణాన్ని కొనసాగించడంలో ఎల్‌జీ చూపుతున్న నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనమన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, ప్రతి ఉద్యోగికి గౌరవం, గుర్తింపు కల్పించడం, భిన్నత్వాన్ని గౌరవించే సంస్కృతిని పెంపొందించడం సంస్థ ప్రత్యేకతలని ప్రశంసించారు. ఉద్యోగుల విశ్వాసాన్ని గౌరవిస్తూ ఆదర్శవంతమైన పని వాతావరణాన్ని కొనసాగిస్తున్న ఎల్‌జీ నాయకత్వ బృందాన్ని అభినందించారు.

తూర్పులోని అన్ని డివిజన్లలో కూటమి విజయం ఖాయం

మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకు భారీ మెజారిటీ తథ్యం: ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ, మహానగర్

తూర్పు నియోజకవర్గంలోని మొత్తం 29 డివిజన్లలోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ధీమా వ్యక్తం చేశారు. మేయర్ అభ్యర్థి వంగవీటి రాధా భారీ మెజారిటీతో గెలుపొందడం తథ్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి శుక్రవారం తూర్పు నియోజకవర్గంలోని 11, 12, 17వ డివిజన్లలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 11వ డివిజన్‌లో జనసేన, బీజేపీ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థి భాగం సాయి ప్రసాద్, 12వ డివిజన్‌లో చెన్నుపాటి క్రాంతి శ్రీ, 17వ డివిజన్‌లో కోనేరు రాజేష్‌లకు మద్దతుగా ప్రచారం చేస్తూ, ఆయా ప్రాంతాల ప్రజలను కలిసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, ప్రజలు కూటమి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే విజయవాడ నగర రూపురేఖలను మార్చి, మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. నగరంలో డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యమిస్తామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి విజయవాడను సుందరమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. నగర సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యమని పేర్కొంటూ, కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చెన్నుపాటి గాంధీ, ఐలా ప్రతినిధులు, కార్యకర్తలు చిలకలపూడి లక్ష్మీ నరసింహ, కడియాల దుర్గాభవాని, మోటపర్తి వరలక్ష్మి, సుధీర్‌తో పాటు ఆయా డివిజన్ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

తండ్రి కాబోతున్న గే పీఎం

న్యూఢిల్లీ : నెదర్లాండ్స్ రాజకీయాల్లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఓ ఆసక్తికరమైన వార్త చర్చనీయాంశంగా మారింది. ఆ దేశ ప్రధాని రాబ్ జెట్టెన్, ఆయన భాగస్వామి, అర్జెంటీనాకు చెందిన హాకీ క్రీడాకారుడు నికోలస్ కీనన్ తల్లిదండ్రులు కాబోతున్నారు. స్వలింగ సంపర్కులైన ఈ జంట సరోగసీ విధానం ద్వారా బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించేందుకు సిద్ధమైంది. 2027లో తమ కుటుంబంలోకి చిన్నారి రానున్నట్లు జెట్టెన్ వెల్లడించినట్లు సమాచారం. దీంతో అసలు సరోగసీ అంటే ఏమిటి? ఇద్దరు పురుషులు ఈ విధానం ద్వారా తండ్రులు ఎలా అవుతారు? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది.సరోగసీ అనేది సంతానం కోసం మరో మహిళ సహాయాన్ని తీసుకునే వైద్యపరమైన విధానం. కొన్ని కారణాల వల్ల స్వయంగా గర్భం దాల్చలేని వ్యక్తులు లేదా దంపతులు ఈ పద్ధతిని ఆశ్రయిస్తారు. ఇందులో గర్భాన్ని మోసే మహిళను 'సరోగేట్ మదర్' అంటారు. వైద్యపరమైన ప్రక్రియ ద్వారా ఆమె గర్భం దాల్చి, శిశువుకు జన్మనిస్తుంది. ఆ తర్వాత చట్టపరమైన నిబంధనలు, ముందస్తు ఒప్పందాల ప్రకారం బిడ్డ సంరక్షణ బాధ్యతలను ఉద్దేశిత తల్లిదండ్రులు స్వీకరిస్తారు.సాధారణంగా సరోగసీలో రెండు ప్రధాన విధానాలు ఉంటాయి. మొదటిది సంప్రదాయ సరోగసీ. ఇందులో గర్భాన్ని మోసే మహిళ అండం ఉపయోగించబడుతుంది. రెండోది గెస్టేషనల్ సరోగసీ. ఇందులో ఉద్దేశిత తల్లిదండ్రుల్లో ఒకరి లేదా దాత అండం, వీర్యాన్ని ఉపయోగించి ప్రయోగశాలలో పిండాన్ని తయారు చేస్తారు. అనంతరం ఆ పిండాన్ని సరోగేట్ మహిళ గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. ఈ విధానంలో గర్భాన్ని మోసే మహిళకు బిడ్డతో జన్యుపరమైన సంబంధం ఉండకపోవచ్చు.స్వలింగ సంపర్కులైన ఇద్దరు పురుషులు సంతానం పొందాలనుకున్నప్పుడు గెస్టేషనల్ సరోగసీ ఒక మార్గంగా ఉంటుంది. ఇందుకోసం సాధారణంగా అండదాత సహాయం తీసుకుంటారు. వైద్య నిపుణులు ఒక పురుష భాగస్వామి వీర్యంతో దాత అండాన్ని ఫలదీకరణం చేసి పిండాన్ని తయారు చేయవచ్చు. ఆ పిండాన్ని సరోగేట్ మహిళ గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. గర్భధారణ సజావుగా సాగితే ఆమె బిడ్డకు జన్మనిస్తుంది.ఈ ప్రక్రియలో బిడ్డకు జన్యుపరంగా ఒక తండ్రితో సంబంధం ఉండవచ్చు. మరో భాగస్వామి తండ్రిగా చట్టపరమైన గుర్తింపు పొందడం మాత్రం సంబంధిత దేశంలోని చట్టాలు, తల్లిదండ్రుల గుర్తింపు విధానాలు, అవసరమైన న్యాయ ప్రక్రియలపై ఆధారపడి

విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి



విభజన శక్తులకు వ్యతిరేకంగా సమాజాన్ని ఏకం చేయాలని, ఆత్మనిర్భరత వైపు పౌరులను ప్రేరేపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో తలెత్తుతున్న రుగ్మతలు, కొత్త సవాళ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దిల్లీలోని భారత మండపంలో అక్టోబర్ 23 నుంచి 25 వరకు జరగనున్న చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక ఆలోచనా విధానమని కొనియాడారు. భారత్ సంస్కృతికి జన్మస్థలమని, దేశ ఉనికికి పునాది అని ప్రధానమంత్రి అన్నారు. "గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది. దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి. కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి. ఈ రోజు, వాటిని పరిష్కరించే బాధ్యత మనందరిపై ఉంది. మనల్ని విభజించాలని చూసే శక్తులకు వ్యతిరేకంగా మనం సమాజాన్ని ఏకం చేయాలి. మన పౌరుల్లో ఆత్మనిర్భరత పట్ల అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తిని నింపాలి. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలి. ఈ లక్ష్యాల కోసం మనం మరింత చురుకుగా వ్యవహరించాలి."

వ్యక్తిగత పురోగతి అనేది జాతీయ అభివృద్ధికి ఒక సాధనంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా స్వామి చిన్మయానంద బోధనలను, ఆధ్యాత్మిక వృద్ధిని దేశాభివృద్ధికి అనుసంధానించేందుకు ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. 'వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాఃʼ అనే వేద మంత్రాన్ని చెబుతూ, దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా మార్చేందుకు ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

"మిత్రులారా మన వేదాలు మనకు 'వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాఃʼ అని పిలుపునిస్తున్నాయి. అంటే దేశ శ్రేయస్సును కోరుకునేవారిగా, మనం దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా తీర్చిదిద్దాలి. స్వామి చిన్మయానంద తన జీవితాంతం ఈ మంత్రాన్నే స్ఫూర్తిగా తీసుకుని జీవించారు. ఆధ్యాత్మిక విషయాల గురించి ఆయన ఎంతటి అంకితభావంతో మాట్లాడేవారో, జాతీయ అంశాల గురించి కూడా అంతే ఉత్సాహంతో, స్పష్టతతో మాట్లాడేవారు. ఎందుకంటే మన దేశమే మన సంస్కృతికి జన్మస్థానం. పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానందను ఈ రూపంలో చూడటం, ఆయన హోలోగ్రాఫిక్ ప్రతిరూపంతో సంభాషించే అవకాశం లభించడంతో నేను 33 ఏళ్లు వెనక్కి ప్రయాణించినట్లు అనిపించింది. 1993లో వడోదరలో గురుదేవ్‌తో నా భేటీ, మా మధ్య జరిగిన సంభాషణలు, ఆయన చూపిన వాత్సల్యం, ఆయన ఆశీస్సులు అన్నీ ఈరోజు కళ్లముందు కదలాడాయి. ఈ అద్భుతమైన అనుభవాన్ని సాకారం చేసిన చిన్మయ మిషన్ సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆ సంభాషణలో ప్రధానాంశం యువశక్తిని పెంపొందించడం, తద్వారా ఒక బలమైన, సమర్థమంతమైన భారతదేశాన్ని నిర్మించడం పైనే చర్చించాం. వారిని కలిసిన కొన్నేళ్లకే, ప్రజలు నన్ను గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించారు." భారతీయుల్లో తమ దేశం పట్ల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే స్వామి చిన్మయానంద లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. "ఈ దేశమే మన ఉనికికి పునాది. మన ఆధ్యాత్మిక పురోగతిని వ్యక్తిగత వికాసంతో అనుసంధానించాలని, దానిని దేశాభివృద్ధికి ఒక సాధనంగా మార్చుకోవాలని స్వామీజీ మనకు బోధించారు. భారతీయుల్లో దేశం పట్ల ఆత్మగౌరవాన్ని నింపడమే ఆయన లక్ష్యం. ఇదే ఉద్దేశంతో ఆయన 'గీతా జ్ఞాన యజ్ఞాన్ని' ప్రారంభించి, ఉపనిషత్తులు, వేదాంతం మన ఇతర శాస్త్రాల జ్ఞానాన్ని సామాన్య ప్రజల వరకు చేరవేశారు. ఆయన తీసుకున్న ఆ సంకల్పం ఫలితాలను ఇప్పుడు మనం చూడవచ్చు" అని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

దేశం ముందు వాస్తవాలు పెట్టండి



అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా సైన్యంతో కొనసాగుతున్న ఘర్షణలపై ప్రధాని మోదీ, కేంద్రం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ముఖ్యంగా భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని, ఇకనైనా ప్రధానమంత్రి మోదీ దేశం ముందుకు వచ్చి అసలు వాస్తవాలు ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని మోదీకి ప్రశ్నలు సంధించారు. అరుణాచల్‌లో చైనా సైన్యంతో ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఖర్గే-డైరెక్టర్ జనరల్ శతృజీత్ కపూర్ చేసిన వ్యాఖ్యలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

"చైనాకు ఇచ్చిన క్లీన్ చిట్‌లు చాలు. ప్రధాని మోదీ భారత్ ముందు వాస్తవాలు చెప్పాలి! మూడు ప్రశ్నలకు సమాధానాలు కావాలి: 1. జాతీయ భద్రత: అరుణాచల్ ప్రదేశ్‌లో ూూూతో ఘర్షణలు కొనసాగుతున్నాయని ×ఖర్గే డీజీ ధ్రువీకరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. డోక్లాం, గల్వాన్ తర్వాత మరో తీవ్రమైన ఘర్షణ చోటుచేసుకుంటోందా? ఆగస్టులో టాక్సింగ్ సమీపంలో చైనా చొరబాట్లపై నివేదికలు వెలువడ్డాయి. అయినప్పటికీ, కేవలం 180 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నట్లు చెబుతున్న వాచా-దమాయ్‌లో కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు జరిగి 47 రోజులు గడిచినా, ఘర్షణలు కొనసాగుతున్నాయి. భారతదేశ గస్తీ మార్గాలకు ఆటంకం కలిగిందా? అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో విడదీయరాని భాగం. దేశాన్ని ఎందుకు చీకట్లో ఉంచుతున్నారు? 2. ఆర్థిక భద్రత: గల్వాన్‌లో 20 మంది భారత సైన్యపు వీరయోధుల త్యాగం తర్వాత, చైనా దిగుమతులు 102శాతం పెరిగాయి. అదే సమయంలో చైనాతో భారతదేశ వాణిజ్య లోటు 155శాతం పెరిగి 112.16 బిలియన్? డాలర్లకు చేరింది. భారత ఎగుమతులకు చైనా ఆటంకం కలిగిస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా అంగీకరిస్తున్నారు. అయినా, ప్రభుత్వం చైనా పెట్టుబడులపై ఆంక్షలను సడలిస్తూ, అర్హత కలిగిన చైనా అనుబంధ సంస్థలకు పీఎల్ఐ (ూూ×) ప్రయోజనాలను పరిశీలిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' కాస్తా 'ఇంపోర్ట్? ఫ్రమ్ చైనా'గా మారిందా? 3. దౌత్యపరమైన జవాబుదారీతనం: కనీసం 23 సార్లు మోదీ- జిన్?పింగ్ మధ్య సమావేశాలు, సంభాషణలు జరిగాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబల్ 25 ప్రత్యేక ప్రతినిధుల పర్యటనలు చేశారు. 36 ఔవీజజ సమావేశాలు, వరుసగా ూజూ, ఢీ=×జూ శిఖరాగ్ర సమావేశాలు జరిగాయి. ఈ కార్యకలాపాలు ఎలాంటి స్పష్టమైన ఫలితాలను అందించాయి? మే 2020కి ముందు భారతదేశానికి ఉన్న గస్తీ హక్కులు పూర్తిగా పునరుద్ధరించారా? మన సాయుధ దళాలపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కానీ జాతీయ భద్రతకు జవాబుదారీతనం అవసరం, అంతేగానీ దౌత్యపరమైన ఫోటో, ఆలింగన రాజకీయాలు కాదు! ప్రతిపక్షంపై దాడి చేయడానికి బదులుగా, ప్రధాని మోదీ పార్లమెంటు, దేశాన్ని విశ్వాసంలోకి తీసుకోవాలి."

కేంద్రం వైఖరితో దేశానికి ఏమి దక్కింది : ఖేడా

అటు కేంద్రం భారతదేశ ప్రయోజనాలను చైనాకు అప్పగించిందని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఆరోపించారు. బీజింగ్ పట్ల కేంద్రం అనుసరిస్తున్న వైఖరి వల్ల దేశానికి ఏమి దక్కిందని ప్రశ్నించారు. ఏప్రిల్ 2020కి ముందు భారత బలగాలు ప్రవేశించిన ప్రాంతాల్లో ఇప్పుడు గస్తీ నిర్వహించగలవా అని అడిగారు. దిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖేడా మాట్లాడారు. సరిహద్దు ఉద్రిక్తతలు, వాణిజ్య సంబంధాలు, వీసా ఆంక్షలు, భారతదేశంలోకి చైనా కార్మికుల ప్రవేశం వంటి అంశాలపై కేంద్రాన్ని ప్రశ్నించారు. "మనకు ఏమి దక్కింది? చైనా వ్యతిరేకత వల్ల మనకు ఎలాంటి హోదా లభించింది? ఏప్రిల్ 2020కి ముందు మనం గస్తీ కాసిన ప్రదేశాల్లో ఈ రోజు గస్తీ కాయగలమా? వీటన్నిటికీ బదులుగా మీరు ఏదైనా తీసుకోవాల్సింది కాదా? దేశంలోని ఎంఎస్ఎంఈలను నాశనం చేస్తారు. మీరు చైనాకు భయపడి, చైనా కోరుకున్నది ఏదైనా చేస్తారు. కేవలం చైనాకు భయపడటం వల్లే మీరు భారతదేశ ప్రయోజనాలను చైనాకు అప్పగిస్తూనే ఉన్నారు. మీరు తొలగించిన ప్రయాణ ఆంక్షలైనా, 99 బిలియన్ డాలర్ల నుంచి 112 బిలియన్ డాలర్లకు పెరిగిన వాణిజ్య లోటు అయినా, పరిమితం చేసిన వీసాలు అయినా, ఇక్కడికి వచ్చే చైనా కార్మికులకు, చైనా అధికారులకు మీరు అకస్మాత్తుగా మళ్లీ వీసాలను పెంచుతున్నారు. దీనివల్ల భారతదేశానికి ఏమి జరుగుతుంది? ఈ లొంగిపోవడం వల్ల మనం సాధించింది ఏమిటి?" అని ఖేడా ప్రశ్నించారు.

భారత ఆర్మీకి స్వదేశీ 'నాగాస్త్ర-2' ఆత్మాహుతి డ్రోన్లు



భారత సైన్యం అమ్ముల పొదిలోకి మరో శక్తిమంతమైన స్వదేశీ అస్త్రం చేరింది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ సంస్థ పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'నాగాస్త్ర-2' యాంటీ ట్యాంక్ లాయిటరింగ్ మ్యూనిషన్ వ్యవస్థను భారత ఆర్మీకి అప్పగించింది. గాల్లో చక్కర్లు కొడుతూ శత్రువుల కదలికలను పసిగట్టి, ఆత్మాహుతి దాడితో యుద్ధ ట్యాంకులను తునాతునకలు చేయడం ఈ డ్రోన్ ప్రత్యేకత. రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి ఊతమిస్తూ నాగ్‌పుర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ సంస్థ 'నాగాస్త్ర-2' వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇందులో పగలు, రాత్రి వేళల్లో నిఘా పెట్టగల అత్యాధునిక కెమెరాలను అమర్చారు. 4 కిలోల శక్తిమంతమైన ట్యాండమ్ షేప్డ్-ఛార్జ్ వార్‌హెడ్ కలిగిన ఈ ఆత్మాహుతి డ్రోన్ 650 మిల్లీమీటర్ల మందపాటి ఉక్కు కవచం కలిగిన శత్రు యుద్ధ ట్యాంకులను సైతం సులభంగా చీల్చివేయగలదు.

ఈ నాగాస్త్ర-2 డ్రోన్ ఏకధాటిగా 60 నిమిషాల పాటు గాల్లో ఎగురుతూ లక్ష్యాలను వేటాడగలదు. ఒకవేళ దాడిని విరమించుకుంటే 25 కిలోమీటర్ల పరిధిలో దీన్ని తిరిగి సురక్షితంగా వెనక్కి రప్పించి మళ్లీ వాడుకోవచ్చు. ఇక 'ఫైర్ అండ్ ఫర్‌గెట్' విధానంలో అయితే 50 కిలోమీటర్ల దూరంలోని శత్రు స్థావరాలను ఇది కచ్చితత్వంతో ఛేదించగలదు.

జీపీఎస్ జామింగ్, స్పూఫింగ్‌లను తట్టుకునే జుజుజవీ టెక్నాలజీ

ఆధునిక యుద్ధరంగంలో శత్రు దేశాలు ప్రయోగించే ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సవాళ్లను తిప్పికొట్టేలా నాగాస్త్ర-2లో 'ఎలక్ట్రానిక్ కౌంటర్-కౌంటర్ మెజర్స్' సాంకేతికతను జోడించారు. శత్రు సైన్యం కమ్యూనికేషన్ జామింగ్, జీపీఎస్ జామింగ్ లేదా దారి మళ్లించడం వంటి ప్రయోగాలు చేసినా వాటిని తట్టుకుని నిర్దేశిత లక్ష్యాలను నాశనం చేసేలా దీన్ని తీర్చిదిద్దినట్లు సోలార్ డిఫెన్స్ సంస్థ వెల్లడించింది. సరిహద్దుల్లో శత్రువుల సాయుధ వాహనాలు, ట్యాంకులను ఎదుర్కోవడంలో నాగాస్త్ర-2 భారత సైన్యానికి కీలక అస్త్రంగా మారనుంది. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ ప్రకారం, నాగాస్త్ర 2 ఆగష్టులో మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో సాంకేతిక పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది.

ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితమే భారత సైన్యానికి 450 నాగాస్త్ర 1= లోయిటరింగ్ మందుగుండు సామగ్రిని అందించింది సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఈ వ్యవస్థకు సంబంధించి ఇది తమ అతిపెద్ద సింగిల్-బ్యాచ్ సరఫరా అని ఆ సంస్థ పేర్కొంది. సాంకేతిక పరీక్షల అనంతరం అత్యవసర సేకరణ కింద సైన్యం ఈ ఆర్డర్‌ను ఇచ్చిందని కంపెనీ తెలిపింది. ఈ పరీక్షల్లో నాలుగు కంపెనీలు పాల్గొన్నాయని, అయితే అవసరమైన అన్ని పారామితులను ప్రదర్శించిన ఏకైక కంపెనీ తమదేనని ూణూూ పేర్కొంది. స్వల్ప-శ్రేణి కార్యకలాపాల కోసం సైన్యం నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి నాగాస్త్ర 1= వేరియంట్‌ను రూపొందించారు. లక్ష్యాన్ని ఛేదించే కచ్చితత్వాన్ని అంచనా వేయడంతో సహా, పలు ప్రత్యక్ష పరీక్షల ద్వారా ఈ వ్యవస్థ పనితీరును మూల్యాంకనం చేశామని ూణూూ పేర్కొంది. ఈ సిస్టమ్‌లను లద్దాఖ్, ఉత్తర్?ప్రదేశ్‌లోని ఝాన్సీ సమీపంలోని బబినాతో సహా వివిధ ప్రదేశాల్లో పరీక్షించారని పేర్కొంది. ప్రస్తుత యుద్ధ సమయంలో స్వదేశీంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ సైన్యానికి తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారమని కంపెనీ అభివర్ణించింది. ఖచ్చితత్వం లేదా నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఈ వ్యవస్థ ఈ సామర్థ్యాన్ని అందిస్తుందని చెప్పింది. అంతకుముందు 2025లో భారత సైన్యం సుమారు 450 నాగాస్త్ర-1= లోయిటరింగ్ మ్యూనిషన్లను కొనుగోలు చేయడానికి సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్‌కు ఆర్డర్ ఇచ్చింది.

భారత్ లక్ష్యంగా చేసుకున్నది కాదు



అమెరికా వర్క్ వీసా నిబంధనల్లో ఇటీవలి తీసుకువచ్చిన మార్పులపై ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త నిబంధనలు భారత్? వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం కాదని తెలిపారు. అమెరికా జాతీయ ప్రయోజనాల కు, ముఖ్యంగా కార్మికులకు ప్రాధాన్యం ఇస్తోందని రూబియో స్పష్టం చేశారు. భారత్‌లో పర్యటించిన ఆయన జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ నిబంధనలపై భారతదేశంలో నెలకొన్న ఆందోళనలను తగ్గించే విధంగా మాట్లాడారు. "ఇది భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం కాదు. ఇది కేవలం భారతదేశంపై లక్ష్యంగా చేసుకున్నది కాదు. అమెరికాకు వచ్చి పనిచేయాలనుకునే భారతీయులపై, అలాగే మా వ్యాపార సంస్థలు నెలకొల్పాలని చూస్తున్న వారిపై ఇది ప్రభావం చూపుతుంది. కానీ ఇది భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకున్నది కాదు, ఇది ప్రపంచవ్యాప్తమైనది. అమెరికాలో వలస విధానం లోపభూయిష్టంగా ఉంది. మా వ్యాపార సంబంధిత వలస కార్యక్రమాలు చాలా సందర్భాల్లో విపరీతమైన మోసాలకు, దుర్వినియోగానికి గురయ్యాయి. వాటిని అర్థరహితంగా దుర్వినియోగం చేశారు. కాబట్టి ఈ విషయాలను పరిష్కరించాలి. అందుకే మేము వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ అవి భారతదేశాన్ని ఉద్దేశించినవి కావు. అవి ప్రపంచంలోని ఒక్క దేశానికే పరిమితం కాకుండా ప్రతి దేశానికైనా వర్తిస్తాయి." ఈ చర్యలన్నీ కేవలం అమెరికన్ కార్మికులను రక్షించడం, వారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడానికే ఉద్దేశించినవని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. "భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ భారత ప్రజలకు, ఆ దేశ జాతీయ ప్రయోజనాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తుందని నేను ఆశిస్తున్నాను. అలాగే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలోని యునైటెడ్ స్టేట్స్ మన ప్రజలకు, మన కార్మికులకు, మన దేశానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వబోతోందని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారని కూడా నేను ఆశిస్తున్నాను." అని రూబియో తెలిపారు. అంతకుముందు ఎనిమిది ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలకు శాశ్వత కార్మిక సర్టిఫికేషన్‌ను సస్పెండ్ చేస్తూ అమెరికా భారీ షాక్ ఇచ్చింది. ఇందులో మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టాటా, విప్రో, క్యాప్‌జెమినీ, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, అడోబ్ సంస్థలు ఉన్నాయి. అదే సమయంలో అమెరికా టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, అడోబ్‌లను కూడా ఈ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేసింది. దీంతో ఆయా సంస్థల తరఫున హెచ్-1బీ వీసాపై అమెరికా వచ్చే ఉద్యోగులు గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవడం కుదరదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగం నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. ఈ కంపెనీలకు సంబంధించి కొత్త వాటితో పాటు, పెండింగ్‌లో ఉన్న లేబర్ సర్టిఫికేషన్‌లను ఇకపై పరిశీలించమని కార్మికశాఖ మంత్రి కీత్ సాండర్లింగ్ ఆదేశించారు. 2009 నుంచి ఈ కంపెనీలు భారీగా శాశ్వత లేబర్ సర్టిఫికేషన్‌లను పొందాయని, అమెరికాకు చెందాల్సిన లక్షలాది ఉద్యోగాలను లాక్కున్నాయని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ముడి చమురు దిగుమతులపైనా మార్కో రూబియో స్పందించారు. వివిధ దేశాల నుంచి దిగుమతులు చేసుకోవాలన్న భారతదేశ నిర్ణయం, అమెరికా ఒత్తిడి వల్ల తీసుకోలేదన్నారు. ఇది కేవలం దాని స్వంత ప్రయోజనాల కోసమే తీసుకున్నదని స్పష్టం చేశారు. ఒకే సరఫరాదారుపై ఎక్కువగా ఆధారపడటం వల్ల దేశాలు అంతరాయాలకు గురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. "భారత్? తన ఇంధన సరఫరా వ్యవస్థను వైవిధ్యంగా మార్చడంలో పురోగతి సాధించింది. అది బెదిరింపుల వల్లనో లేదా అలాంటి ఇతర కారణాల వల్లనో చేయలేదు" అని రూబియో అన్నారు.

లైసెన్స్‌కు కొత్త రూల్స్



దేశంలో డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియను మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కీలక ప్రతిపాదనలు చేసింది. 'సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్' సవరణల ముసాయిదా ద్వారా పలు విప్లవాత్మక మార్పులను తీసుకురానుంది. ఈ ముసాయిదాపై రాబోయే 30 రోజుల్లోగా ప్రజలు, భాగస్వామ్య పక్షాలు తమ అభ్యంతరాలు, సూచనలను తెలియజేయవచ్చని నోటిఫికేషన్‌లో పేర్కొంది. అవేంటంటే?

భారతీయులకు, విదేశీయులకు వేర్వేరు రంగుల్లో లైసెన్స్

ముఖ్యంగా భారతీయులు, విదేశీయులకు జారీ చేసే లేదా రెన్యూవల్ డ్రైవింగ్ లైసెన్సుల కోసం వేర్వేరు రంగుల పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. విదేశీయులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఈ ప్రత్యేక రంగుల విధానాన్ని ప్రతిపాదించింది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్సకు వీలుగా డ్రైవింగ్ లైసెన్సులపై వారి రక్త వర్గం, మొబైల్ నంబర్, అత్యవసర సంప్రదింపు నంబర్లను తప్పనిసరిగా పొందుపరచాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర మోటారు వాహనాల నిబంధనలకు చేసిన ముసాయిదా సవరణల్లో రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (వీశీ=ఎ) ప్రతిపాదించింది.

వయసు రుజువుకు నోటరీ అఫిడవిట్లు రద్దు

అలాగే వయస్సు, చిరునామా రుజువుగా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లేదా నోటరీ ముందు ప్రమాణం చేసిన అఫిడవిట్లను రద్దు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. దరఖాస్తుదారులు గుర్తింపు, వయస్సు, నివాస రుజువుగా ఉపయోగించే పత్రాలను కూడా ముసాయిదా నిబంధనలు నిర్దేశించాయి. ఈ జాబితాలో ఆధార్, పాస్‌పోర్ట్, ఓటర్ గుర్తింపు కార్డు, ఇ-రేషన్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, ఇతర పత్రాలతో పాటు ఉన్నాయి. దీంతో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ (ఎల్ఐసీ) పాలసీ పత్రాలను అధికారికంగా అంగీకరించనున్నారు. దీనివల్ల నకిలీ పత్రాల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని తెలిపింది. "లైసెన్సింగ్ అథారిటీ ద్వారా జారీ లేదా రెన్యూవల్? చేసిన ప్రతి డ్రైవింగ్ లైసెన్స్ లామినేటెడ్ లేదా పాలీవినైల్ క్లోరైడ్ (ూఎజ) కార్డు రూపంలో ఉండాలి. ఆ ఫారంలో భారతీయులు, విదేశీయులకు జారీ లేదా రెన్యూవల్? చేసిన డ్రైవింగ్ లైసెన్సుల కోసం వరుసగా వేర్వేరు ఫార్మాట్‌లు ఉండాలి." అని ముసాయిదా నోటిఫికేషన్ పేర్కొంది. ఈ కొత్త నిబంధనల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియలో జవాబుదారీతనం పెరగడంతో పాటు, రోడ్డు భద్రత మరింత మెరుగవుతుందని రవాణా శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

డ్రైవింగ్ టెస్ట్ పాస్ మార్కులు 75 శాతానికి పెంపు

డ్రైవింగ్ లైసెన్స్ పొందే వారి సామర్థ్యాన్ని మరింత కఠినంగా పరీక్షించేందుకు రవాణా శాఖ సిద్ధమైంది. దీనికోసం ఆన్‌లైన్ సేఫ్-డ్రైవింగ్ ట్యుటోరియల్ అసెస్‌మెంట్‌లో పాస్ మార్కుల అర్హతను ప్రస్తుతమున్న 60 శాతం నుంచి ఏకంగా 75 శాతానికి పెంచాలని ప్రతిపాదించింది. అంతేకాకుండా, ఈ సేఫ్-డ్రైవింగ్ ట్యుటోరియల్ కనీసం 30 నిమిషాల పాటు కొనసాగాలని వీశీ=ఎ పేర్కొంది. డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలకు ప్రతిపాదిత మార్పులు మదింపు అవసరాలను కఠినతరం చేసే లక్ష్యంతో ఉన్నాయని ఒక సీనియర్ అధికారి తెలిపారు.

15 రోజుల్లోగా వివరాల మార్పు

కొత్త ప్రతిపాదనల ప్రకారం, లైసెన్సింగ్ అధికారులు పేరు, చిరునామాతో సహా డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను మార్చడానికి చేసిన దరఖాస్తులను రవాణా శాఖ అధికారులు 15 రోజుల్లోగా ఆ అభ్యర్థనను ఆమోదించడం లేదా తిరస్కరించాల్సి ఉంటుంది. ఒకవేళ తిరస్కరిస్తే దానికి గల కారణాలను కచ్చితంగా తెలపాలి. అంతేకాకుండా, దరఖాస్తుదారుడి పేరు, చిరునామాతో సహా వ్యక్తిగత వివరాల మార్పు కోసం రుసుములను తొలగించాలని కూడా ప్రతిపాదించింది. అలాగే, ఆధార్ అథెంటికేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందే కొన్ని రకాల డ్రైవింగ్ లైసెన్స్ సేవలకు ఫీజు మినహాయింపు (ఉచితం) ఇవ్వనున్నారు.

కోటి దాటిన కోకొల్లల రుచుల సంగమం

సరికొత్త మైలురాయిని సరస్ శక్తి ఫుడ్ కోర్టు ప్రాంగణం

ఎస్‌హెచ్‌జీ మహిళలను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, వీఎంసీ ధ్యానచంద్ర

విజయవాడ, మహానగర్

నగరంలోని పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు, వారి నైపుణ్యాలకు, ఆర్థిక స్వావలంబనకు చక్కని వేదికగా నిలుస్తోందని.. అదే విధంగా ప్రాంగణంలోని లైవ్ ఫుడ్ కోర్టులో అమ్మకాలు కోటి రూపాయలు దాటడం విశేషమని, ఇది ఆహార ప్రియుల నుంచి లభిస్తున్న ఆదరణకు, మహిళల కృషికి నిదర్శనమని అన్నారు. సరస్ మేళాలోని ఫుడ్ కోర్టులో అమ్మకాలు రూ. కోటి దాటిన సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆహార ఉత్పత్తుల విజయాన్ని పురస్కరించుకొని వారిని అభినందించి ప్రోత్సహించారు. కేక్ కట్ చేసి విజయానందపు రుచిని పంచిపెట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక వంటకాలు, సంప్రదాయ ఆహార రుచులను ఒకే వేదికపై ఆస్వాదించే అవకాశం సరస్ మేళా ద్వారా కలుగుతోందన్నారు. 50 లైవ్ ఫుడ్ స్టాల్స్‌లో వివిధ ప్రాంతాల ప్రత్యేక వంటకాలను అక్కడికక్కడే తయారుచేసి అందించడం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోందన్నారు. భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, ఆహార వైవిధ్యాలను పరిచయం చేస్తూ ఆహార ప్రియులకు సరికొత్త అనుభూతిని అందిస్తోందని పేర్కొన్నారు. మహిళలు తమ నైపుణ్యాలను వ్యాపార అవకాశాలుగా మలుచుకొని, స్వయంగా ఆదాయం సంపాదిస్తూ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమన్నారు. మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్‌ను కల్పించడం, వినియోగదారులతో నేరుగా అనుసంధానం చేయడం వంటి లక్ష్యాలకు సరస్ మేళా దోహదపడుతోందని వివరించారు. విజయవాడ



నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం. మాట్లాడుతూ జాతీయ సరస్ మేళా నగరంతో పాటు వివిధ ప్రాంతాల ప్రజలకు వివిధ రాష్ట్రాల ప్రత్యేక ఆహార రుచులను ఒకే వేదికపై ఆస్వాదించే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోందని పేర్కొన్నారు. లైవ్ ఫుడ్ కోర్టులో కోటి రూపాయలకు పైగా అమ్మకాలు నమోదవడం మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతిభకు, కృషికి, ఆహార ప్రియుల ఆదరణకు నిదర్శనమని అన్నారు. ఇలాగే మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ధ్యానచంద్ర ఆకాంక్షించారు. సరస్ మేళాలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకింగ్ సేవల ప్రాధాన్యత, రుణ సదుపాయాల వినియోగం, ఆర్థిక నిర్వహణతో పాటు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా తమ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించడం, ఆన్‌లైన్ విక్రయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంపై నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించుకొని, ఆధునిక మార్కెటింగ్ పద్ధతులను అనుసరిస్తూ ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

గుండె జబ్బులకు యశోద హాస్పిటల్స్‌లో ఆధునిక చికిత్సలు

గుండె ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం.. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అర్జున్ రెడ్డి





జగ్గయ్యపేట, మహానగర్

మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపం కారణంగా గుండె సంబంధిత వ్యాధుల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ యూనిట్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అర్జున్ రెడ్డి సూచించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండె జబ్బులను ప్రారంభ దశలోనే గుర్తించి, నిపుణుల పర్యవేక్షణలో చికిత్స పొందడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ పెరగడం, ఊబకాయం, పొగతాగడం, శారీరక వ్యాయామం లేకపోవడం, మానసిక ఒత్తిడి గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు. ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఛాతీలో నొప్పి లేదా బిగుతుగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధికంగా చెమటలు పట్టడం, చేతులు, భుజాలు, వీపు లేదా దవడకు నొప్పి వ్యాపించడం గుండెపోటు లక్షణాలు కావచ్చని, ఇలాంటి సంకేతాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలని సూచించారు. గుండె జబ్బుల నిర్ధారణ, చికిత్సలో ఆధునిక వైద్య సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని, కరోనరీ యాంజియోగ్రఫీ, యాంజియోప్లాస్టీ, స్టెంటింగ్‌తో పాటు గుండె కవాటాల సమస్యలు, గుండె లయలో అసాధారణతలు, గుండె పనితీరు తగ్గడం వంటి పరిస్థితులకు రోగి అవసరాలకు అనుగుణంగా చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతూ ఇతర చికిత్సల ద్వారా తగిన ప్రయోజనం పొందని ఎంపిక చేసిన రోగులకు హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అయితే గుండె మార్పిడి అవసరాన్ని రోగి ఆరోగ్య పరిస్థితి, వ్యాధి తీవ్రతను సమగ్రంగా పరిశీలించిన అనంతరం నిపుణుల బృందం నిర్ణయిస్తుందని తెలిపారు. గుండె జబ్బుల నివారణకు సమతుల ఆహారం తీసుకోవడం, ఉప్పు, అనారోగ్యకరమైన కొవ్వుల వినియోగాన్ని తగ్గించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పొగతాగడం మానుకోవడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం అవసరమన్నారు. రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను పర్యవేక్షిస్తూ వైద్యుల సూచనలను పాటించాలని పేర్కొన్నారు. జగ్గయ్యపేటలోని వెంకట కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రతి నెల నాలుగో శుక్రవారం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ నజీర్, కార్పొరేట్ రిలేషన్స్ కృష్ణా జిల్లా ఇన్‌ఛార్జి రెంటాల విజయ్ కుమార్, డాక్టర్ సి.హెచ్. సాయికృష్ణ పాల్గొన్నారు.

17వ ఇండియన్ ఫార్మా ఫెయిర్ ప్రారంభం

దేశవ్యాప్తంగా 70కి పైగా ఔషధ తయారీ సంస్థల భాగస్వామ్యం

రెండు రోజుల పాటు ప్రదర్శన

విజయవాడ, మహానగర్



ఔషధ తయారీదారులు, పంపిణీదారులు, వ్యాపారవేత్తలకు వేదికగా నిలుస్తున్న 17వ ఇండియన్ ఫార్మా ఫెయిర్ లబ్బీపేట ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనను ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ కె. అనిల్ కుమార్ ప్రారంభించారు. కృష్ణా జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఫెయిర్‌లో దేశవ్యాప్తంగా 70కి పైగా ఔషధ తయారీ సంస్థలు పాల్గొంటున్నాయని నిర్వాహకులు బి.ఎస్. బండారి తెలిపారు. జనరిక్ మందులు, ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, కాస్మెటిక్స్, హెర్బల్, ఆయుర్వేద ఉత్పత్తులు, వెటర్నరీ మందులు తదితరాలను ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. థర్డ్ పార్టీ తయారీ, కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, పీసీడీ ఫ్రాంచైజీలు, లోన్ లైసెన్సింగ్, ఎగుమతులకు సంబంధించిన వ్యాపార అవకాశాలను కూడా ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఫెయిర్‌కు సుమారు 6,000 నుంచి 8,000 మంది ఫార్మా రంగ నిపుణులు, డిస్ట్రిబ్యూటర్లు, మార్కెటింగ్ సంస్థల ప్రతినిధులు, ఎగుమతిదారులు, ఆసుపత్రుల కొనుగోలు విభాగాల ప్రతినిధులు, స్టాకిస్టులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. ఔషధ తయారీ సంస్థలు తమ ఉత్పత్తులను పరిచయం చేసుకోవడానికి, కొత్త వ్యాపార సంబంధాలను ఏర్పరచుకోవడానికి, మార్కెట్‌ను విస్తరించుకోవడానికి ఈ ఫెయిర్ దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కొత్త ఉత్పత్తులను తెలుసుకోవడంతో పాటు వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఔషధ వ్యాపారులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ఫార్మా వాణిజ్యానికి విజయవాడను కీలక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో ఇండియన్ ఫార్మా ఫెయిర్ ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సి.సి. కేశవరావు, కార్యదర్శి పి. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ

విజయవాడ, మహానగర్



స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత, పారదర్శక, నిష్పక్షపాత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జడ్పిటిసి అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆకస్మికంగా పరిశీలించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే ఇక్కడే అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ, హెల్ప్ డెస్క్‌లు, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా ప్రతి కేంద్రం వద్ద నిరంతర వీడియోగ్రఫీ పర్యవేక్షణను ఏర్పాటు చేశాం అన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే మార్గదర్శనం చేసేందుకు ప్రతి కేంద్రం వద్ద ప్రత్యేకంగా 'హెల్ప్ డెస్క్ సదుపాయాన్ని అందుబాటులో ఉంచాం అన్నారు. అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్ దాఖలు చేసుకునేందుకు పూర్తి భద్రత కల్పిస్తున్నాం అన్నారు. ఎవరైనా నామినేషన్ల దాఖలుకు వెళ్లే అభ్యర్థులను అడ్డుకున్నా లేదా ఇబ్బందులకు గురిచేసినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9154970454, పోలీస్ కంట్రోల్ రూమ్ లేదా సంబంధిత రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. అడ్డంకులు సృష్టించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును సౌకర్యవంతంగా వినియోగించుకునేలా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో 'నిర్దేశిత కనీస వసతులు' తాగునీరు, విద్యుత్, షామియానా, ర్యాంప్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. గత ఎన్నికల పరిస్థితులను పరిశీలించి సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాం అన్నారు. అక్కడ అదనపు పోలీసు బలగాల మోహరింపు, సీసీటీవీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లు, అలాగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం కౌంటింగ్ కేంద్రాల వద్ద విస్తృత భద్రతా ఏర్పాట్లతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలను సిద్ధం చేశాం అన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తూచా తప్పక పాటించాలని, ఎన్నికలు విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ఐక్యంగా పోరాడతాం

జనవరి నుంచి ఉద్యమ కార్యాచరణ

ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్

నెల్లూరు, మహానగర్



రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జనవరి నుంచి ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీఎంపీఏ) రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ తెలిపారు. నగరంలోని టౌన్ హాల్‌లో శుక్రవారం జరిగిన ఏపీజేఎఫ్ నెల్లూరు జిల్లా మహాసభలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, సమాచార శాఖ మంత్రి జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ఉన్న సమస్యలు నేటికీ కొనసాగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పెన్షన్ సౌకర్యం కోసం పోరాడతామని ప్రకటించారు. గతంలో అమలులో ఉన్న రూ.10 లక్షల జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించి, బీమా మొత్తాన్ని రూ.20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు అందించే ఆరోగ్య బీమా పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలని, గతంలో ఉన్న జర్నలిస్టుల సంక్షేమ నిధిని పునరుద్ధరించి రూ.50 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారంలో తమ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రయోజనాలే లక్ష్యంగా ఏపీజేఎఫ్‌తో పాటు ఇతర జర్నలిస్టు సంఘాలతోనూ ఎలాంటి భేషజాలకు తావులేకుండా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ నాయకులు ఇస్కా రాజేష్ బాబు, వల్లూరు ప్రసాద్ కుమార్, షేక్ గౌస్ బాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో మోటరోలా ప్రత్యేక ఆఫర్లు

విజయవాడ



ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ విక్రయోత్సవం 2026లో భాగంగా మోటరోలా తన ప్రత్యేక పండుగ ఆఫర్ల రెండో విడతను ప్రకటించింది. ఈ ప్రచారంలో భాగంగా సంస్థకు చెందిన పలు స్మార్ట్‌ఫోన్లపై ప్రత్యేక రాయితీలను అందిస్తోంది. కృత్రిమ మేధ ఆధారిత సాంకేతికత, ఉన్నత ప్రమాణాల కెమెరా వ్యవస్థలు, పాంటోన్ ధ్రువీకరించిన ఆకర్షణీయ రూపకల్పన, లీనమయ్యే వీక్షణ అనుభవాన్ని అందించే తెరలు, దీర్ఘకాలిక బ్యాటరీ సామర్థ్యంతో అత్యాధునిక స్మార్ట్‌ఫోన్ అనుభవాలను అన్ని వర్గాల వినియోగదారులకు చేరువ చేయడమే ఈ ప్రచారం లక్ష్యమని సంస్థ తెలిపింది. ఈ విక్రయాలు ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభమయ్యాయని, బిగ్ బిలియన్ డేస్ విక్రయోత్సవం ముగిసే వరకు కొనసాగుతాయని వెల్లడించింది. ఇందులో భాగంగా మోటరోలా ఎడ్జ్ 70 ఫ్యూజన్ ఫోన్‌ను రూ.30 వేలలోపు ధరలో ఉన్నత ప్రమాణాల సదుపాయాలతో అందిస్తోంది. ఫొటోగ్రఫీ, పనితీరు, బ్యాటరీ సామర్థ్యానికి ప్రాధాన్యమిస్తూ రూపొందించిన ఈ ఫోన్‌లో కృత్రిమ మేధ ఆధారిత 50 మెగాపిక్సెల్ సోనీ లైటియా 710 కెమెరా ఉంది. వివిధ కాంతి పరిస్థితుల్లోనూ స్పష్టమైన ఫొటోలు, వీడియోలను చిత్రీకరించేందుకు ఇది ఉపయోగపడుతుంది. పాంటోన్ ధ్రువీకరణతో కూడిన 1.5కే ట్రూ కలర్ క్వాడ్ కర్వ్డ్ తెర, స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్ 4 ప్రాసెసర్, 7,000 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ, 68 వాట్ల టర్బోపవర్ వేగవంతమైన ఛార్జింగ్ సదుపాయాలు ఇందులో ఉన్నాయి. విక్రయోత్సవంలో 8జీబీ ర్యామ్, 128జీబీ నిల్వ సామర్థ్యం కలిగిన వేరియంట్ రూ.29,749కు, 8జీబీ ర్యామ్, 256జీబీ వేరియంట్ రూ.31,749కు, 12జీబీ ర్యామ్, 256జీబీ వేరియంట్ రూ.32,999కు, 12జీబీ ర్యామ్, 512జీబీ వేరియంట్ రూ.34,999కు లభిస్తాయని సంస్థ వెల్లడించింది.

బిజినెస్

కరిగిపోతున్న విదేశీ నిల్వలు

మరో 5 బిలియన్ డాలర్లు తరిగిపోయి 721 బిలియన్ డాలర్లకు..



ముంబై : విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. ఈ నెల 16తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 5.011 బిలియన్ డాలర్లు తరిగిపోయి 721.016 బిలియన్ డాలర్లకు పడిపోయినట్టు రిజర్వ్‌బ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 8.578 బిలియన్ డాలర్లు తగ్గి 726.027 బిలియన్ డాలర్లకు పడిపోయిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 4న రికార్డు స్థాయి 785.706 బిలియన్ డాలర్లకు చేరుకున్న విదేశీ నిల్వలు..గడిచిన నెలన్నర రోజుల్లో 60 బిలియన్ డాలర్లకు పైగా పడిపోయాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 5.758 బిలియన్ డాలర్లు తరిగిపోయి 591.847 బిలియన్ డాలర్లకు తగ్గడం మొత్తం రిజర్వులపై ప్రతికూల ప్రభావం చూపాయని తెలిపింది. కానీ, గోల్డ్ రిజర్వులు 706 మిలియన్ డాలర్లు ఎగబాకి 105.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ కూడా 30 మిలియన్ డాలర్లు అధికమై 18.578 బిలియన్ డాలర్లకు చేరుకోగా, ఐఎంఎఫ్ వద్ద ఉన్న నిధులు 11 మిలియన్ డాలర్లు పెరిగి 4.791 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్టు తెలిపింది. ప్రవాస భారతీయులు డిపాజిట్ల కోసం ప్రత్యేక రాయితీ మార్పిడిలో భాగంగా భారీగా డబ్బులు పంపించడంతో బ్యాంకులు రికార్డు స్థాయిలో దాదాపు 133 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించినప్పటికీ, అవి క్షీణత ధోరణిలో ఉన్నాయి.

ఇన్ఫీ లాభం 7,823 కోట్లు



న్యూఢిల్లీ, అక్టోబర్ 23 : దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.7,823 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.7,364 కోట్ల లాభంతో పోలిస్తే 6.2 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షాకాలంలో కంపెనీ ఆదాయం రూ.44,490 కోట్ల నుంచి 10.2 శాతం వృద్ధితో రూ.49,244 కోట్లకు చేరుకున్నట్టు ప్రకటించింది. మరోవైపు, మరోసారి గైడెన్స్‌ను నిరాశపరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికా ఆదాయంలో 1-2 శాతం వరకు మాత్రమే వృద్ధి నమోదయ్యే అవకాశాలున్నాయని అవుట్‌లుక్‌లో పేర్కొంది. గతంలో అంచనావేసిన 1.5 శాతం నుంచి 3 శాతం కంటే ఇది తక్కువ. అంతర్జాతీయ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు విచక్షణతో చేసే ఖర్చులు తక్కువగా ఉండటం వల్లనే ఆదాయ అంచనాల్లో కోత పెట్టినట్టు కంపెనీ సీఈవో, ఎండీ సలీల్ పరేఖ్ తెలిపారు. గత త్రైమాసికంలో లైఫ్ సెన్సెస్, ఎనర్జీ, యుటిలిటీ, రిసోర్స్, సర్వీసెస్ రంగాల్లో 5.2 బిలియన్ డాలర్లు విలువైన ఒప్పందాల వల్లనే ఆదాయంలో రెండంకెల వృద్ధి నమోదైందన్నారు. గత త్రైమాసికంలో సంస్థ 4,480 మంది ఉద్యోగులను తీసుకోవడంతో మొత్తం సంఖ్య 3.32 లక్షలకు చేరుకున్నారు. అలాగే వలసలు 12.7 శాతంగా ఉన్నాయి

జియో ఐపీవోకు యమ క్రేజ్..

కొటి దరఖాస్తులు దాటిన మొదటి ఐపీఓ ఇదే..!



ముంబై : జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ఐపీవో.. మదుపర్లకు పూనకాలు తెప్పిస్తున్నది. ఎగబడిమరీ కొనేస్తున్నారు. బిడ్డింగ్ మొదలైన తొలిరోజే (బుధవారం) దేశీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రెండో రోజైన గురువారం కూడా ఇన్వెస్టర్ల నుంచి విపరీతమైన డిమాండ్ కనిపించింది. దీంతో ఇప్పటిదాకా 5.57 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. అన్ని వ్యక్తిగత విభాగాల నుంచి విశేష స్పందన వస్తుండగా.. 19.75 కోట్ల షేర్లను ఆఫర్‌కు పెడితే గురువారం సాయంత్రం 5 గంటలకల్లా 110.03 కోట్ల షేర్లకు సరిపడా బిడ్లు దాఖలయ్యాయి. షేర్ గరిష్ఠ శ్రేణి ధరతో చూస్తే.. ఈ డిమాండ్ విలువ రూ.1,23,129 కోట్లు (బుధవారం 62.36 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలవగా, దీని వాల్యూ రూ.69,800 కోట్లు)గా ఉన్నది. ఇందులో గురువారం (47.67 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి) దాఖలైన బిడ్ల విలువ రూ.53,329 కోట్లు. దీంతో యాంకర్ బుక్ బిడ్డింగ్ వాల్యూతో కలిపితే ఇది రూ.3.73 లక్షల కోట్లకుపైగానే ఉంటున్నది. సోమవారం నిర్వహించిన యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్‌లో రూ.8,110 కోట్ల షేర్లకుగాను ఏకంగా రూ.2.5 లక్షల కోట్లకుపైగా విలువైన బిడ్లు దాఖలైన సంగతి విదితమే. శుక్రవారం కూడా ఈ ఐపీవో బిడ్డింగ్ కొనసాగనున్నది.

గతంలో ప్రపంచవ్యాప్తంగా 'వారీ ఎనర్జీస్' కు వచ్చిన సుమారు 97 లక్షల దరఖాస్తుల రికార్డును బద్దలు కొట్టింది. అలాగే బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ , దీజజూ వంటి దిగ్గజ కంపెనీల కంటే జీఆ ఫూ కే ఎక్కువ దరఖాస్తులు రావడం విశేషం.

ఐపీవో విలువ: రూ.30,213 కోట్లు

షేర్ ధరల శ్రేణి: రూ.1,065-1,119

ఐపీవో ముగిసే తేదీ: శుక్రవారం (అక్టోబర్ 23)

మదుపర్ల మధ్య షేర్ల కేటాయింపులు: సోమవారం (అక్టోబర్ 26)

డీమ్యాట్ ఖాతాల్లోకి షేర్ల జమ: మంగళవారం (అక్టోబర్ 27)

బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో జియో ప్లాట్‌ఫామ్స్ నమోదు: బుధవారం (అక్టోబర్ 28)

65.1 కోట్ల షేర్ల (రూ.72,898 కోట్లు)కు బిడ్లు వేసిన క్వాలిఫైడ్ సంస్థాగత మదుపర్లు (క్యూఐబీ)రెట్లు

రూ.24,330 కోట్ల విలువైన షేర్లకు బిడ్డింగ్ చేసిన సంస్థాగతేతర మదుపర్లు (ఎన్ఐఐ)

రూ.14,652 కోట్ల విలువైన బిడ్లు దాఖలు చేసిన రిటైల్ వ్యక్తిగత మదుపర్లు (ఆర్ఐఐ)

రూ.500 కోట్లకుగాను రూ.1,103 కోట్లషేర్లకు సరిపడా బిడ్లు వేసిన ఉద్యోగులు

రూ.10,107 కోట్లు దాటిన కంపెనీ ప్రస్తుత వాటాదారుల బిడ్డింగ్

పసిడికి ఆదరణ కరువు.. మార్కెట్‌లో పడిపోతున్న ధరలు

3 రోజుల్లో రూ.4,200 దిగిన తులం.. రూ.13,000 తగ్గిన కిలో వెండి

క్రూడాయిల్ రేట్ల ప్రభావం



న్యూఢిల్లీ : బంగారం, వెండి ధరలు క్రమేణా పడిపోతున్నాయి. గడిచిన మూడు రోజుల్లో తులం పసిడి రేటు రూ.4,200 క్షీణించగా, కిలో వెండి విలువ రూ.13,000 పతనమైంది. శుక్రవారం ఒక్కరోజే ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,900 దిగి రూ.1,46,100 (అన్ని పన్నులు సహా) వద్ద స్థిరపడిందని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇక కేజీ వెండి రేటు రూ.5,500 తగ్గి రూ.2,02,000 దగ్గర నిలిచింది. గత నెల సెప్టెంబర్ 30 నుంచి వెండి ధర రూ.30,000 (13 శాతం) దిగజారడం గమనార్హం. కమోడిటీ మార్కెట్లలో సెల్లింగ్ ప్రెషర్ గట్టిగానే ఉందని ట్రేడర్లు చెప్తున్నారు. కాగా, అంతర్జాతీయ మార్కెట్ల విషయానికొస్తే.. స్పాట్ గోల్డ్ ఔన్స్ 4,024.37 డాలర్లు పలికింది. సిల్వర్ 53.83 డాలర్లుగా ఉన్నది.

హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ గోల్డ్, సిల్వర్ రేట్లు తగ్గుముఖం పట్టాయి. 24 క్యారెట్ పుత్తడి తులం రూ.1,900 దిగి రూ.1,42,480గా నమోదైంది. ఇక 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాముల బంగారం ధర రూ.1,750 క్షీణించి రూ.1,30,600గా ఉన్నది. నిజానికి ప్రస్తుత పండుగ సీజన్‌లో మార్కెట్ కొనుగోలుదారులతో కళకళలాడాల్సి ఉన్నది. కానీ దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులు.. వ్యాపారావకాశాలను బాగా దెబ్బతీస్తున్నాయని జ్యుయెల్లర్స్ వాపోతున్నారు. దీంతో వచ్చే నెల 6న ధన్‌త్రయోదశి సేల్స్ కూడా పెద్దగా ఉండకపోవచ్చన్న అభిప్రాయాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ ధరలు తగ్గుముఖం పడుతుండటంతో కొనుగోలుదారులు వేచిచూసే ధోరణిని అవలంబిస్తున్నారని, పండుగలు, శుభకార్యాలకు అవసరమైనంత మేరకే కొనేందుకు ముందుకు వస్తున్నట్టు చెప్తున్నారు. ఈ ఏడాది ఆరంభంలో దేశీయంగా బంగారం, వెండి ధరలు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలోనే జనవరి 29న 24 క్యారెట్ తులం గోల్డ్ రేటు మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ హైని సృష్టిస్తూ రూ.1,83,000గా నమోదైంది. కిలో వెండి ధర కూడా రూ.4,04,500 పలికింది. కానీ దాదాపు ఈ 9 నెలల్లో బంగారం ధర రూ.37,000, వెండి రేటు రూ.2,02,500 పడిపోయాయి. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో ఏర్పడిన సంక్షోభం, ఎల్ నినోతో వర్షాభావ పరిస్థితుల సెగ.. మార్కెట్‌కు గట్టిగానే తగులుతున్నది. గ్లోబల్ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 115 డాలర్లను దాటడం కూడా గోల్డ్ మార్కెట్‌ను కుదిపేస్తున్నది.

స్పోర్ట్స్

బౌలర్లపైనే బెంగ..

నేడు న్యూజిలాండ్‌తో భారత్ రెండో టీ20



క్రైస్ట్‌చర్చ్ : తమ బ్యాట్ పవర్‌తో తొలి మ్యాచ్‌లో రికార్డు టార్గెట్‌ను ఛేజ్ చేసి న్యూజిలాండ్‌పై అద్భుత విజయం అందుకున్న భారత్ రెండో పోరుకు సిద్ధమైంది. శనివారం జరిగే రెండో టీ20లోనూ గెలిచి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ముందంజ వేయాలని చూస్తోంది. అయితే, తొలి పోరులో రికార్డు స్థాయి లక్ష్యాన్ని ఛేదించినప్పటికీ.. బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకోవడం ఆందోళన కలిగిస్తోంది. నాలుగేండ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చిన సీనియర్ పేసర్ భువనేశ్వర్ తన లయను అందుకోవాల్సి ఉంది. పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డి 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి వికెట్లేమీ పడగొట్టలేకపోయాడు. పవర్ ప్లేలో కివీస్ ఓపెనర్లు అలెన్, టిమ్ సిఫర్ట్ చెలరేగిపోవడంతో భారత పేసర్లు ఒత్తిడికి గురయ్యారు. స్పిన్నర్ అక్షర్ కూడా భారీగా పరుగులు సమర్పించుకోవడంతో, కెప్టెన్ శ్రేయస్ బౌలింగ్ ప్రణాళికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇక, తొలి మ్యాచ్‌లో గాయపడిన ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో 15 ఏండ్ల యువ సంచలనం సూర్యవంశీ ఓపెనర్‌గా తుది జట్టులోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. ఫామ్‌లో ఉన్న శాంసన్ మూడోనంబర్‌లో, తిలక్ ఐదో స్థానంలో ఆడనున్నారు.

ప్రతికా వందనం.. మెరిసిన శ్రీచరణి

తొలి వన్డేలో భారత్ ఘన విజయం



వడోదర: ప్రతికా రావల్ (100 నాటౌట్) అజేయ శతకానికి తోడు తెలుగమ్మాయి శ్రీచరణి (4/23) కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో సత్తా చాటడంతో జింబాబ్వేతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత మహిళల క్రికెట్ జట్టు ఘన విజయంతో ఆరంభించింది. శుక్రవారం జరిగిన తొలి పోరులో 9 వికెట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసింది. షఫాలీ వర్మ (33 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 64 నాటౌట్) కూడా దంచికొట్టడంతో జింబాబ్వే ఇచ్చిన 198 పరుగుల లక్ష్యాన్ని అతిథ్య జట్టు 27.1 ఓవర్లలో ఒకే వికెట్ కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ స్మృతి మంధాన (32)తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన ప్రతికా ఓపెనర్‌గా వచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. ఎలాంటి రిస్క్ తీసుకోకుండా గ్రౌండ్ షాట్లతో హోరెత్తించింది. తొలి వికెట్‌కు 94 పరుగులు జోడించిన తర్వాత మంధాన పెవిలియన్‌కు చేరగా.. వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన షఫాలీ టీ20 స్టయిల్లో విజృంభించింది. భారీ షాట్ల తో ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడటంతో టార్గెట్ ఇట్టే కరిగిపోయింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే అతిథ్య బౌలర్ల దెబ్బకు 49.5 ఓవర్లలో 197 పరుగులకే ఆలౌటైంది. బ్యాటింగ్‌కు పూర్తిగా అనుకూలించిన పిచ్‌పై భారత బౌలర్లు కట్టుదిట్టమైన ప్రదర్శన చేశారు. లెఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీచరణితో వరుస వికెట్లతో ప్రత్యర్థి నడ్డి విరిచింది. క్రాంతి గౌడ్ (3/42), దీప్తి శర్మ (2/44) కూడా రాణించారు. జింబాబ్వే బ్యాటర్లలో బెలోవెడ్ బిజా (62) అర్ధశతకంతో పోరాడింది. ప్రతికాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. రెండో వన్డే ఆదివారం జరగనుంది.

ఆసియా పారా క్రీడల్లో భారత్ సరికొత్త చరిత్ర.. 114 పతకాలతో రికార్డు!

ఆసియా పారా క్రీడల్లో భారత అథ్లెట్లు సరికొత్త చరిత్ర సృష్టించారు. జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరిగిన ఈ పోటీల్లో భారత్ మొత్తం 114 పతకాలు సాధించింది. ఇందులో 30 స్వర్ణాలు, 35 రజతాలు, 49 కాంస్యాలు ఉన్నాయి. గత ఆసియా పారా క్రీడల్లో 108 పతకాలను సాధించగా.. ఈసారి ఆ రికార్డును అధిగమించి, భారత్ తన అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేయడం విశేషం. ఫలితంగా పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. అయితే, దక్షిణ కొరియా ప్రదర్శనను బట్టి తుది ర్యాంకులో మార్పు ఉండే అవకాశం ఉంది.

చివరి రోజూ పతకాల వేట

పోటీల చివరి రోజున భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేశారు. పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ ఆంటిల్ 72.46 మీటర్ల దూరం విసిరి స్వర్ణం సాధించాడు. ఇదే విభాగంలో మహేంద్ర గుర్జర్ రజతం, సందీప్ సర్గర్ కాంస్యం గెలుచుకున్నారు. పురుషుల క్లబ్ త్రో ఎఫ్51 విభాగంలో ప్రణవ్ సూర్మా 32.87 మీటర్లతో ఆసియా పారా క్రీడల రికార్డు నెలకొల్పి స్వర్ణం సాధించాడు. ఈ పోటీల్లో అతడికి



ఇది రెండో స్వర్ణం. ధరంబీర్ కాంస్య పతకంతో సత్తా చాటాడు. పురుషుల జావెలిన్ త్రో ఎఫ్40/ఎఫ్41 విభాగంలో నవదీప్ సింగ్ 42.55 మీటర్ల దూరం విసిరి కాంస్యం సాధించాడు. పురుషుల 100 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ 11.67 సెకన్లలో లక్ష్యాన్ని చేరి కాంస్య పతకం గెలుచుకున్నాడు. అంతకుముందు 400 మీటర్ల టీ44 విభాగంలో స్వర్ణం సాధించిన సందీప్.. ఈ పోటీల్లో రెండో పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు.

బ్యాడ్మింటన్‌లోనూ మెరుపులు

పారా బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు కీలక విజయాలు అందించారు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 ఫైనల్లో నితేశ్ కుమార్ 21-18, 21-16తో సహచరుడు ప్రమోద్ భగత్‌పై గెలిచి స్వర్ణం సాధించాడు. ఇదే పోటీలో ప్రమోద్‌కు రజతం దక్కింది. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్4 విభాగంలో నవీన్ శివకుమార్ 21-9, 21-17తో ఇండోనేసియాకు చెందిన ఫెర్డీ సెటియావాన్‌ను ఓడించి స్వర్ణం గెలుచుకున్నాడు. మహిళల డబుల్స్ ఎస్ఎల్3-ఎస్యూ5 ఫైనల్లో తులసిమతి మురుగేశన్, మానసి జోషి జోడీ 21-16, 21-13తో చైనాకు చెందిన యాంగ్ క్విక్సియా, జియావో జుజియాన్ జంటను ఓడించి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్3-ఎస్యూ5 ఫైనల్లో తులసిమతి మురుగేశన్, నితేశ్ కుమార్ జోడీ రజతంతో సరిపెట్టుకుంది.

షూటింగ్‌లో మోనా అగర్వాల్ స్వర్ణం

మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఎస్‌హెచ్1 విభాగంలో మోనా అగర్వాల్ ప్రపంచ రికార్డు ప్రదర్శనతో స్వర్ణ పతకం సాధించింది.



రోమియో జూలియట్' మూవీ రొమాంటిక్ యాక్షన్ పోస్టర్

హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న 'రోమియో జూలియట్' సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. భార్గవ్ మాచర్ల రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ సమర్పిస్తుండగా, నవరస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సుందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుళ్ల నిర్మిస్తున్నారు.

దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 'రోమియో జూలియట్' నవంబర్ 13న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ రొమాన్స్, యాక్షన్ అంశాల కలయికతో ఆకట్టుకుంటోంది.పోస్టర్‌లో హర్షిత్ సన్‌గ్లాసెస్ ధరించి, చేతిలో గన్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. విశాఖ ధిమాన్ ఎరుపు రంగు దుస్తుల్లో అందంగా కనిపిస్తున్నారు. చుట్టూ ముళ్ల తీగలు, ఎర్ర గులాబీలు, గాలిలో ఎగురుతున్న పూలరేకులు కనిపిస్తున్నాయి. బుల్లెట్లు పోస్టర్‌కు యాక్షన్ ఫీల్‌ను తీసుకొస్తే, గులాబీలు, ఎరుపు రంగు రొమాంటిక్ కోణాన్ని హైలైట్ చేస్తున్నాయి.

ఇప్పటికే రెబల్ స్టార్ ప్రభాస్ విడుదల చేసిన ఈ సినిమా 'స్టోరీ రివీల్' గ్లింప్స్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ట్యుయేషన్‌షిప్స్, క్యాజువల్ రిలేషన్‌షిప్స్, బ్రేకప్స్, యువ జంటల మధ్య మారుతున్న సంబంధాలను 'రోమియో జూలియట్' ప్రజెంట్ చేయనుంది. నేటి యువత తమ ప్రేమ సంబంధాల్లో ఎదుర్కొంటున్న అనుభవాలు, ఆలోచనలకు అద్దం పట్టే కథతో జెన్-జెడ్ ప్రేక్షకులని అలరించేలా వుంటుంది.

ఈ సినిమాలో వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

భార్గవ్ మాచర్ల, ప్రశాంత్ రాగతి కథను అందించగా, గోపీసుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. అభిరాజ్ నాయర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, యువ కిరణ్ ఎడిటింగ్ . కార్తా ప్రొడక్షన్స్ ధీరజ్ పొనుగోటి, ప్రకీర్తి ఉప్పలపాటి ప్రొడక్షన్ డిజైనర్స్.

నటీనటులు: హర్షిత్, విశాఖ ధిమాన్, వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్




రియాలిటీ' మూవీ నుంచి వీడియో సాంగ్ 'భజ గోవిందం' రిలీజ్

ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం తన ప్రతిష్టాత్మక చిత్రం 'రియాలిటీ'తో నిత్యజీవితంలోని సహజమైన భావోద్వేగాలను, మన చుట్టూ ఉండే చిన్న చిన్న ఆనందాలను అందంగా ప్రజెంట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. 'క', 'కె-రాంప్' చిత్రాల విజయాలతో జోరుమీదున్న ఆయన, ఈ సినిమాకు హీరోగా నటించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే అందించి దర్శకత్వం కూడా వహిస్తున్నారు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి నిర్మిస్తుండగా, సురేష్ యెర్రా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ తాజాగా ఈ సినిమా సంగీత ప్రయాణాన్ని ప్రారంభిస్తూ తొలి పాట 'భజ గోవిందం' ఫుల్ వీడియోను విడుదల చేశారు. గతంలో విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించగా, ఈ పాట సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. 'రియాలిటీ' జీవితానికి ఆంథమ్‌లా నిలిచే ఈ పాట, జీవితంలోని చిన్న చిన్న విషయాల్లోనే ఆనందాన్ని వెతుక్కోవాలనే సినిమా ప్రధాన సందేశాన్ని అందంగా ఆవిష్కరిస్తోంది. భీమ్స్ సిసిరోలియో ప్రశాంతమైన, భక్తిభావంతో కూడిన మెలోడీని స్వరపరిచారు. సనారే అందించిన అర్థవంతమైన సాహిత్యం మన దగ్గర ఉన్నదానితో సంతృప్తిగా ఉండటం, మనం చేసే పనిని ప్రేమించడం, స్వయంగా ఎదగడం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. జీవితంలోని బాధ్యతల మధ్య మన కోసం మనం కొంత సమయాన్ని కేటాయించుకోవాల్సిన అవసరాన్ని కూడా ఈ పాట గుర్తుచేస్తోంది. వైకోమ్ విజయలక్ష్మి వాయిస్ పాటకు ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన అనుభూతిని అందించింది. సంగీతానికి తగ్గట్టుగా రూపొందించిన విజువల్స్‌లో పల్లెటూరి జీవితంలోని అందం కనిపిస్తుంది. కిరణ్ అబ్బవరం హోటల్ నడుపుతూ, స్నేహితులు, కుటుంబ సభ్యులతో విలువైన క్షణాలను ఆస్వాదించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఆయన సహజమైన నటన, హావభావాలు రోజువారీ జీవితంలోని చిన్న చిన్న సంఘటనలకు ప్రత్యేకమైన అందాన్ని తీసుకొచ్చాయి. ప్రతి సన్నివేశం నిజ జీవితానికి దగ్గరగా, మనసుకు హత్తుకునేలా ఉంది. ఆకట్టుకునే సంగీతం, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలతో 'భజ గోవిందం' 'రియాలిటీ' సినిమాకు తగిన ఆంథమ్‌గా నిలుస్తోంది.

జడి సినిమా గ్లింప్స్ విడుదల..

ఒడియాలో ఘన విజయం సాధించిన 'జడి చిత్రాన్ని మెగా ప్రొడక్షన్స్ అధినేత ఉడుగుల అశ్విని కుమార్ గౌడ్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. శ్రీయాన్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాజల్ రే నిర్మించిన ఈ చిత్రానికి దివ్య జ్యోతి ఉదయ సింగ్ రచన, దర్శకత్వం వహించారు. సైలేంద్ర సమంతరాయ్, ప్రియంబద స్టైన్, ఆకాశ్ హోతా ప్రధాన పాత్రల్లో నటించగా.. సుశాంత్ దాస్ మహాపాత్ర, రబి మిశ్రా, బాలకృష్ణ నాయక్, కృష్ణ రౌత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం కామెడీ క్రైమ్ డ్రామాగా తెరకెక్కింది. తాజాగా తెలుగు ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. ఈ కథ గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. కాలేజీ యువకుల మధ్య స్నేహం, అనుబంధాలతో ప్రారంభమై.. ప్రేమకథగా మారుతూ, స్నేహితుల మధ్య తలెత్తే విభేదాలు, సంఘర్షణలను ఆసక్తికరంగా పరిచయం చేస్తుంది. ప్రేమకథకు మించి జీవితంలోని విభిన్న భావోద్వేగాలు, బంధాలను ఈ చిత్రం ఆవిష్కరించనుంది.





'జో జో' కాషన్ 2 సినిమా ఇంట్రెస్టింగ్ వీడియో రిలీజ్

హీరో, హీరోయిన్‌ని ప్రేమిస్తానంటాడు.. దానికి బదులుగా"పడుచు పిల్ల కానొస్తే... ఓ నాలుగు దినాలు వెనక పడి... పని కానిచ్చుకొని... పారిపోయే టైపా? ఇష్టపడిన పిల్లని దాని బాధ్యతలతో సహా పెళ్ళి చేసుకొని దాన్ని జీవితాంతం మోసెంత గుండకాయ ఉన్న మొగోడి టైపా అని" ఆ పిల్ల ప్రశ్నిస్తాది .. దానికి హీరో బదులిస్తూ.. "సత్య ప్రమాణికంగా చెబుతున్నా ఒకతూరి మాట ఇచ్చినానంటే మడమ తిప్పని వంశం మాది... బాలయ్య బాబు టైపు" అని హీరో గడుసుగా సమాధానం ఇస్తాడు. హీరోయిన్ మరి హీరోని ప్రేమిస్తాదా! అని తెలియాలంటే మాత్రం 'జో జో' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. కృష్ణ కమల్ , మహి హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న రూరల్ కామెడీ డ్రామా 'జో జో'. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రముఖ దర్శకుడు దేవకట్టా సమర్పణలో కిరణ్ జయ్ కుమార్ దర్శకుడిగా రూపొందుతోంది. విజయం బ్యానర్‌పై విజయ్ కృష్ణ లింగమనేని ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY MUPPIRISETTY JAGADEESH, On behalf of CATERWEALTH MEDIA LLP, PRINTED at M/S. SREE SESHASAI ENTERPRISES, D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT CATERWEALTH MEDIA LLP, 3RD FLOOR, 59-12-9A, FIRST LINE, GAYATHRI NAGAR, VIJAYAWADA, NTR DISTRICT, ANDHRA PRADESH. EDITOR: MUPPIRISETTY JAGADEESH. RNI REGD NO. APTEL/2016/70247, Email I D : mahanagarap@gmail.com Phone : 9044417999